# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 09-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:115 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కీరవాణి ఇంట తీవ్ర విషాదం

ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి, ప్రముఖ గేయ రచయిత, స్క్రీన్ రైటర్ శివశక్తి దత్త (92) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## అంతర్జాతీయ క్రికెట్ లో విషాదం..

అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఐసీసీ ప్యానెల్ అంపైర్‌గా సేవలందిస్తున్న బిస్మిల్లా జన్ షిన్వారీ (41) మంగళవారం కన్నుమూశారు. ఆఫ్ఘనిస్థాన్ కు చెందిన షిన్వారీ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం మరింత విషమించడంతో తుదిశ్వాస విడిచినట్లు ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) అధికారికంగా ఒక ప్రకటనలో వెల్లడించింది.




## హామీల అమలుపై 18 నెలలుగా
# ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

- మాట తప్పడం రేవంత్‌కు అలవాటే
- ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం
- నీళ్లు ఆంధ్రాకు...నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి
- ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా
- నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారు
- రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్
- కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు
- దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య

హైదరాబాద్,జూలై08,(నిజం చెపుతాం)): తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷–చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం.

# ప్రపంచానికి చక్రవర్తి అవసరంలేదు

- డాలర్‌కు ప్రత్యామ్నాయం తప్పదన్న బ్రెజిల్
- అమెరికా బెదిరింపులను తిప్పికొట్టిన బ్రిక్స్ దేశాలు
- మమ్మల్ని బెదిరిస్తే చూస్తూ ఊరుకోబోమన్న లూలా
- ట్రంప్ బెదిరింపులకు బ్రెజిల్ ప్రెసిడెంట్ కౌంటర్



బ్రిక్స్ దేశాలపై అదనపు సుంకాలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా తీవ్రంగా స్పందించారు. ప్రపంచానికి ఒక చక్రవర్తి అవసరం లేదని, పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆయన స్పష్టం చేశారు. రియో డి జెనీరోలో సోమవారం ముగిసిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు అనంతరం లూలా మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కొత్త పద్ధతిలో తీర్చిదిద్దేందుకు బ్రిక్స్ దేశాలు ప్రయత్నిస్తున్నాయని, అందుకే కొందరికి ఇది ఇబ్బందికరంగా మారిందని ఆయన అన్నారు.అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు పూర్తిగా డాలర్‌పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ మార్గాలు కనుగొనాల్సిన అవసరం ఉందని లూలా నొక్కిచెప్పారు.

## ఇడుపులపాయలో తండ్రిసమాధికి
# జగన్ నివాళి

- జగన్ ను ఆశీర్వదించిన విజయమ్మ
- రాజశేఖరరెడ్డి 76వ జయంతి
- కుటుంబంతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన జగన్
- భారీ సంఖ్యలో తరలి వచ్చిన వైసీపీ నేతలు, కార్యకర్తలు



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ తన తండ్రికి నివాళు లర్పించారు. కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌ను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఉదయం వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకున్న జగన్, తన తండ్రి సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అక్కడ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ తల్లి విజయమ్మ కూడా పాలుపంచుకున్నారు. ప్రార్థనల అనంతరం జగన్ తన తల్లిని ఆప్యాయంగా పలకరించగా, ఆమె కుమారుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ కుటుంబ సభ్యులతో పాటు ఉమ్మడి కడప జిల్లాకు చెందిన పలువురు వైసీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దివంగత నేతకు నివాళు లర్పించారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా వారు ఆయన సేవలను స్మరించుకున్నారు.




## నవోదయలో 6వ తరగతికి
# ప్రవేశాలు...

- నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ
- 2026-27 విద్యా సంవత్సరానికి ఆన్‌లైన్‌లో జూలై 29 వరకు అవకాశం
- తెలుగు రాష్ట్రాల్లో 2025 డిసెంబర్ 13న జరగనున్న ప్రవేశ పరీక్ష
- గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు 75 శాతం సీట్లు రిజర్వ్
- ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు పూర్తి ఉచితంగా విద్య, వసతి

దేశవ్యాప్తంగా ఉన్న జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. ఆసక్తిగల విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా జూలై 29వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని నవోదయ విద్యాలయ సమితి సూచించింది. నవోదయ పాఠశాలల్లో సీటు సాధిస్తే ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య, వసతి పూర్తిగా ఉచితంగా లభిస్తాయి.దేశవ్యాప్తంగా మొత్తం 654 నవోదయ విద్యాలయాలు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 15, తెలంగాణలో 9 ఉన్నాయి. ఈ సీట్ల భర్తీ కోసం రెండు దశల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

## అసెంబ్లీకి రాకుండా.. కేసీఆర్‌ను
# అడ్డుకుంటున్నారు

- పదేళ్లు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం, అప్పులపై లెక్కలతో సహా అసెంబ్లీలో చర్చిద్దాం
- ఎవరు పడితే వారే బహిరంగ చర్చ పేరుతో పిలిస్తే ఎలా వెళతాం
- సీఎం రేవంత్ రెడ్డి సవాల్ కు జవాబేది?
- కేటీఆర్ పై భగ్గుమన్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క




## కృష్ణకు పెరుగుతున్న
# వరద ప్రవాహం




- సుంకేసుల, జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి 1,72,705 క్యూసెక్కుల వరద
- శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు 67,563 క్యూసెక్కుల నీరు
- శ్రీశైలంలో ప్రస్తుత నీటి మట్టం 881.60 అడుగులు
- శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేయనున్న అధికారులు

## రాయలసీమను రతనాల సీమగా
# మార్చడమే లక్ష్యం

- శ్రీశైలంలో సీఎం చంద్రబాబు పర్యటన
- జులై తొలివారంలోనే నిండిన జలాశయం
- 4 గేట్లు ఎత్తి కృష్ణమ్మకు జలహారతి
- జీడిపల్లి, కుప్పానికి నీటి విడుదలకు గడువు నిర్దేశం
- గత ప్రభుత్వం సీమను పట్టించుకోలేదని విమర్శ
- సీఎం చంద్రబాబు




శ్రీశైలంలో పర్యటించిన ఏపీ సీఎం చంద్రబాబు, కృష్ణమ్మకు జలహారతి సమర్పించి, ప్రాజెక్టు నాలుగు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా పాల్గొన్నారు.రాయలసీమకు జలకళప్రాజెక్టుకు నీటిని విడుదల చేయడానికి ముందు శ్రీశైల మల్లన్నకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయలసీమను రతనాల సీమగా మార్చాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. మల్లన్న ఆశీస్సులతో ఈ ప్రాంతం సుభిక్షంగా వర్ధిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "నా జీవితంలో ఇది అత్యంత సంతోషకరమైన రోజు. జులై మొదటి వారంలోనే శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారడం శుభపరిణామం. జలాలే మన నిజమైన సంపద, సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి.

# హామీల అమలుపై 18 నెలలుగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం

అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్దంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారురేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు.సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.

# నవోదయలో 6వ తరగతి ప్రవేశాలు..

దేశవ్యాప్తంగా మొత్తం 654 నవోదయ విద్యాలయాలు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 15, తెలంగాణలో 9 ఉన్నాయి. ఈ సీట్ల భర్తీ కోసం రెండు దశల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో 2025 డిసెంబర్ 13న పరీక్ష జరగనుంది. కొన్ని పర్వత ప్రాంత రాష్ట్రాల్లో మాత్రం 2026 ఏప్రిల్ 11న నిర్వహిస్తారు. విద్యార్థులు తాము ప్రవేశం కోరుకుంటున్న జిల్లాలోనే 5వ తరగతి చదువుతూ ఉండాలి.మొత్తం సీట్లలో 75 శాతం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కేటాయించారు. గ్రామీణ కోటా కోసం విద్యార్థులు 3, 4, 5 తరగతులను తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన పాఠశాలలో పూర్తిచేయాలి. బాలికల కోసం మూడో వంతు సీట్లు రిజర్వ్ చేశారు. వీటితో పాటు ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం, ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి.ప్రవేశ పరీక్షను 100 మార్కులకు 80 ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో రెండు గంటల పాటు నిర్వహిస్తారు. పరీక్షలో నెగెటివ్ మార్కులు లేవు. ఇక్కడ చదివే విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, ఇతర నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తూ, జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సిద్ధం చేస్తారు. ఒక్కో నవోదయ పాఠశాలలో గరిష్ఠంగా 80 మంది విద్యార్థులకు ఆరో తరగతిలో ప్రవేశం లభిస్తుంది. బాలబాలికలకు విడిగా వసతి కల్పిస్తారు.

# శ్రీశైలం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన సీఎం చంద్రబాబు

మారడం శుభపరిణామం. జలాలే మన నిజమైన సంపద, సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 200 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది" అని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గతంలో రాయలసీమను ఎవరూ కాపాడలేరని చాలామంది అన్నారని, కానీ స్వర్గీయ ఎన్టీఆర్ ఆ పరిస్థితిని మార్చేందుకు నడుం బిగించారని గుర్తుచేశారు.సాగునీటిపై నిర్దిష్ట లక్ష్యాలురాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చంద్రబాబు స్పష్టం చేశారు. జీడిపల్లికి నీటిని తీసుకెళ్లే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. ఈ నెల 15వ తేదీ నాటికి ఆ ప్రాంతానికి నీరు అందించాలని అధికారులకు లక్ష్యం నిర్దేశించినట్లు వెల్లడించారు. అలాగే, జులై 30 నాటికి కుప్పం, మదనపల్లెకు సాగునీరు చేరాలని ఆదేశించినట్లు తెలిపారు. పోతిరెడ్డిపాడు, గాలేరు–నగరి, గండికోట వంటి ప్రాజెక్టులను తామే తీసుకువచ్చామని చెప్పారు.అభివృద్ధిపై బ్లూప్రింట్ సిద్ధంగత వైసీపీ ప్రభుత్వం రాయలసీమను పూర్తిగా విస్మరించిందని చంద్రబాబు ఆరోపించారు. తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.68 వేల కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి తన వద్ద స్పష్టమైన బ్లూప్రింట్ ఉందని, పోలవరం వల్లే సీమకు నీళ్లు వస్తున్నాయని పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు ప్రాంతాలను పారిశ్రామిక హబ్‌లుగా తీర్చిదిద్దుతామని, దేశంలోనే అత్యుత్తమ రోడ్ల వ్యవస్థను ఈ ప్రాంతంలో నిర్మించామని తెలిపారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలవాలన్నదే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు.

# కృష్ణాకు పెరుగుతున్న వరద ప్రవాహం

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కృష్ణానదికి వరద పోటెత్తుతోంది. వరద ప్రవాహం గంటగంటకూ పెరుగుతుండటంతో శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటి మట్టానికి చేరువైంది. ప్రస్తుతం సుంకేసుల, జూరాల నుంచి 1,72,705 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది.శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 881.60 అడుగులకు చేరింది. జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలకు గానూ ఇప్పటికే 196.56 టీఎంసీలకు చేరింది. ఈ క్రమంలో శ్రీశైలం కుడి, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 67,563 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు.వరద ప్రవాహం గంటగంటకూ పెరుగుతుండటంతో ఈ రోజు 11.50 గంటలకు శ్రీశైలం నుంచి రేడియల్ క్రస్ట్ గేట్లు ఎత్తి నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని కృష్ణమ్మకు జలహారతి ఇవ్వనున్నారు. సీఎం రాక సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లె రాజశేఖర్ అక్కడకు చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు.

# కొలనుపాక శ్రీ సోమేశ్వర ఆలయానికి కేంద్ర పర్యాటక శాఖ నుండి మంచి వార్త




ఆలేరు జూలై 8 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక లోని ప్రాచీన చారిత్రక మహత్యం కలిగిన శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం ను ప్రసాద్ 2.0 పథకం లో చేర్చాలన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్ర పర్యాటక శాఖ సానుకూలంగా స్పందించింది.చాళుక్యుల కాలానికి చెందిన ఈ ఆలయం కాకతీయుల పాలనలో అభివృద్ధి చెంది,శివరాత్రి సందర్భంగా లక్షలాది భక్తులను ఆకర్షిస్తోంది.పక్కనే ఉన్న 2000 సంవత్సరాల పాత జైన మందిరంతో ఇది బహుళ మత యాత్రా క్షేత్రంగా మారింది.ప్రసాద్ పథకం ద్వారా అభివృద్ధి చెందనున్న అంశాలు: ఆలయం చుట్టూ పర్యాటక వసతుల విస్తరణ,శిల్పాల పరిరక్షణ,సౌందర్యీకరణ పనులు,డిజిటల్ మ్యూజియం,దృశ్య ప్రదర్శనలు,ప్రాప్యత సౌలభ్యం (ఎన్.హెచ్ –163 సమీపం) లో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఎంపీ చామల ప్రతిపాదనకు అనుకూలంగా స్పందించి,సంబంధిత శాఖలకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ అభివృద్ధి ద్వారా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పర్యాటకంగా మెరుస్తుందని ప్రజలు ఆశాభావంతో ఉన్నారు.ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్య కొలనుపాక ఆలయ అభివృద్ధి కోసం నేను ప్రాధాన్యతనిస్తున్నాను.ప్రసాద్ పథకం కింద అభివృద్ధి జరుగడం మా ప్రాంతానికి ఎంతో గర్వకారణం అని వ్యాఖ్యానించారు.


# నూతన పాల సెంటర్ చైర్మన్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



వలిగొండ జూలై 8 (నిజం చెపుతాం) మండలంలోని వెలువర్తి గ్రామ పాల సెంటర్ నూతన చైర్మన్ గా బిఆర్ఎస్ అభ్యర్థి మల్లం కిష్టయ్య గౌడ్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసంలో నూతన చైర్మన్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కూచిమల్ల నాగేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, గ్రామశాఖ అధ్యక్షులు కలుకూరి రాములు, మాజీ చైర్మన్లు బూడిద పాపయ్య, నానమాల ఉప్పలయ్య, చెవ్వ వెంకటేశం, గట్టు పాపయ్య, మందుల కృష్ణ, మారబోయిన పరశురాములు, కడవేరి యాదగిరి, డైరెక్టర్లు గుండు లక్ష్మమ్మ, బూడిద రామచందర్, ఉపాధ్యక్షులు బూడిద స్వామి, పిట్టల కుమార్, ప్రధాన కార్యదర్శి నాగిళ్ల యాదగిరి, యూత్ అధ్యక్షులు మల్లం నరేష్, బిఆర్ఎస్ నాయకులు ఉక్కుర్తి యాదయ్య, బూడిద రాజ్ కుమార్, ఎడవెల్లి రవి, పరకాల దశరథ, బూడిద రాజు, బత్తెపు రవి తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లగూడెం శ్రీనివాసపురం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్‌కు వినతి





ఆలేరు జూలై 8 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి ఆలేరు మండల పరిధిలోని గుండ్లగూడెం వయా పటేల్ గూడెం,శ్రీనివాసపురం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కంతుల శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు,మహిళలు,గ్రామస్తులు ఆలేరు మండల కేంద్రానికి రాబోయే రవాణా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.పాఠశాలలు,కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు అనుకూల సమయాల్లో బస్సులు నడిపితే ప్రయాణదూరం సులభమవుతుంది అని అన్నారు.ఈ సమస్యను బీజేవైఎం ఆధ్వర్యంలో అధికారులు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బీజేవైఎం అధికార ప్రతినిధి తేరాల శంకర్,కార్యవర్గ సభ్యుడు కిషోర్,నాయకులు సుధా గాని నందు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి అండగా స్నేహితులు



సంస్థాన్ నారాయణపురం,జులై08,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర%శీ% మండల చిమిర్యాల గ్రామానికి చెందిన ఆరుట్ల వెంకటేష్ యాదవ్ ఇటీవల అకాల మరణ చెందారు.ఈ నేపథ్యంలో ఆయన మిత్రులు 1997–98 ఎస్ఎస్సి,బ్యాచ్ మిత్రులు 70,000/%–%వేల రూపాయలు ఆర్థిక సాయంగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో1997–98 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రబృందం పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి: సీపీఐ- సివిల్ సప్లై కార్మిక సంఘాల సమావేశం




ఆలేరు జూలై 8 (నిజం చెపుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), ఏ.ఐ.టి.యు.సి సివిల్ సప్లై కార్మిక సంఘాల సమావేశం మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీను అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జూలై 9న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలనీ,నాలుగు కార్మిక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా,కార్మిక హక్కుల పరిరక్షణకు పోరాటం అవసరం అన్నారు.అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ కరణ,సరళీకరణ విధానాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నష్టదాయక చట్టాలు నిత్యవసరాల ధరల పెరుగుదల పై తీవ్ర విమర్శలు చేశారు.ఈ సమస్యలపై వ్యవసాయ కూలీలు,కార్మికులు,పేద ప్రజానీకం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉప్పలయ్య,బంద్రు సంపత్,కొరుటూరు శీను,సీపీఐ నాయకులు బొడ్డు ఆంజనేయులు,పల్లె వెంకటేష్,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు జెడ్పీ హైస్కూల్ లో ఉచిత యోగా ధ్యాన శిక్షణ



ఆలేరు జూలై 8 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడ స్థలంలో ప్రతి రోజు ఉదయం ఉచిత యోగా,ధ్యాన శిక్షణ కొనసాగుతోంది.ఈ శిక్షణను మాజీ సైనిక ఉద్యోగి దామోదర్ రాజు ఉచితంగా సేవలు అందిస్తున్నారు.ఆరోగ్యాన్ని ముఖ్యంగా తీసుకునే వాకర్ల్లు,యువత,పెద్దలు పెద్ద సంఖ్యలో ఈ శిక్షణకు హాజరవుతున్నారు.ధ్యానం ద్వారా మానసిక ఆనందం,ఆరోగ్యం మెరుగవుతుందని దామోదర్ రాజు అభిప్రాయపడ్డారు.శ్వాస వ్యాయామాలు,యోగా ఆసనాల ప్రాముఖ్యతను వివరిస్తూ,ఆరోగ్యవంతమైన జీవనశైలిని అందరికీ అందించాలనే ఆశయంతో ఈ శిక్షణను ఎలాంటి రుసుము లేకుండా అందిస్తున్నారు.వాకర్లు మాట్లాడుతూ ప్రతిరోజూ ఉచితంగా యోగా శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చిన దామోదర్ రాజు ను ప్రజలు గర్వంగా అభినందిస్తున్నారు.ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిక్షణలో పాల్గొనడానికి ఎవ్వరైనా జెడ్పీ హై స్కూల్ గ్రౌండ్స్‌కు రావచ్చునీ అన్నారు.దేశ సేవ అనంతరం సమాజ సేవను పరమవ్రతంగా కొనసాగిస్తున్న దామోదర్ రాజు సేవలను ఆలేరు పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

# సీఎం సభకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

నాగారం జులై 08.నిజం చెపుతాం ఈనెల 14న తిరుమలగిరిలో జరిగే సీఎం కార్యక్రమాన్ని మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని తాసిల్దార్ హరి కిషోర్ శర్మ, ఎంపీడీవో కే మారయ్య అన్నారు. మంగళవారం నాగారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, డాక్టర్ నాగరాజు, ఏపీఓ రవి, ఏపీఎం శోభారాణి, పిఆర్ఏఈ కుమారస్వామి, ఐపి ఏ ఈ లు శ్రీకాంత్, హారిక, హౌసింగ్ ఏ ఈ మౌనిక తదితరులు ఉన్నారు

# ఘనంగా 76 వ వైఎస్ ఆర్ జయంతి వేడుకలు



## - కోదాడ మండలం ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి -

కోదాడ రూరల్,జూలై 08 ( నిజం చెపుతాం )దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనంత మంచి చేసిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటూ కొనియాడారు. కోదాడ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి మంగళవారం గణపవరం గ్రామం సెంటర్ నందు వైయస్సార్ 76వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళలా భావించి పాలన అందించారు. ఉచిత విద్యుత్ తో ఎంతో మంది రైతులు మేలు పొందారు. రెండు తెలుగు రాష్ట్రాల రైతుల గుండెల్లో వైయస్సార్ నిలిచిపోయారని పేర్కొన్నారు. పేదవాడికి విద్యా వైద్యం అందుబాటులోకి తెచ్చింది వైయస్సార్. దేశంలోనే ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం లో ఫీజు రీయింబర్స్ మెంట్ వల్ల ఎంతోమంది విద్యావంతులయ్యారు. విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు ప్రజలకు మేలైన సంక్షేమం అందించారు కాబట్టి వైయస్సార్ అందరి గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జాబ్ శెట్టి నాగ ప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చిన్నకోటయ్య, పాపిశెట్టి సత్యం, దేవాలయ చైర్మన్ ఈర్ల లక్ష్మారెడ్డి, ఎస్ కే నజీర్, వట్టికూటి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ ఎం. నాగిరెడ్డి, ఈ. గోపిరెడ్డి బి. సైదులు, కె. వెంకటేశ్వర్లు, ఎస్. వెంకటేశ్వర్లు, లక్ష్ముడు, బి. సత్యం, ప్రసాద్, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

**కోదాడ, జూలై 08( నిజం చెపుతాం )**

నాలుగు తరాలు గుర్తుండి పోయే నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు అన్నారు. మంగళ వారం మాజీ సీఎం స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణం లోని వైఎస్ విగ్రహాలకు పూల




మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు రెండు రూపాయల కు కిలో బియ్యం,108, ఆరోగ్య శ్రీ,ఫీజ్ రీ అంబరెస్ మెంట్, వృద్ధాప్య, వితంతు వికలాంగుల పింఛన్ లు, ఉచిత విద్యుత్ అమలు చేసి ప్రజల గుండె ల్లో సంక్షేమ పథకాల ఆరాధ్య దైవం గా నిలిచారని వైఎస్ సేవలను స్మరించారు. ప్రపంచం ఉన్నంత కాలం వైఎస్ పేరు శాశ్వతంగా ఉ ంటుందన్నారు. రైతుల పక్ష పాతి గా నిలిచి వ్యవసాయం పండుగ లా మార్చిన రైతు బంధవుడన్నారు. వైఎస్ ఆశయాలను సాధించాలని పిలుపు నిచ్చారు.ఈక్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణా రావు, చామర్తి బ్రహ్మం నెమ్మది ప్రకాష్, దేవ మణి మైలారి శెట్టి భాస్కర్,గంధం పాండు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76 వ వైఎస్ ఆర్ జయంతి వేడుకలు

హుజూర్ నగర్ జులై 8 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ ఇందిరా భవన్లో ఘనంగా నిర్వహించిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలుఈ సందర్భంగా మహానేత వైఎస్సార్ గారికి హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళి అర్పించి ప్రజలకు వైఎస్సార్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షేమ యుగానికి తీసుకెళ్లిన మహానేత, అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన నాయకుడు, రైతు బంధువుగా, ప్రజల ఆశయ నాయకుడిగా చిరస్మరణీయుడు డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు అని అప్పుడు ముఖ్యమంత్రిగా వైఎస్సార్ అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోతాయి..ఈ కార్యక్రమంలోమాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, టౌన్ ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్, కోలపూడి యోహాన్, లచ్చుమల్ల నాగేశ్వరరావు, అజిత్ పాషా, ముషం సత్యనారాయణ, సమ్మెట సుబ్బరాజు, మేళ్లచెరువు ముక్కంటి, పాశం రామరాజు, గంజి శివ, గొట్టేముక్కల రాములు, తేజావత్ రాజా నాయక్, ఐల వెంకన్న గౌడ్, తేజావత్ సైదుల్ నాయక్, తేజావత్ రవి నాయక్, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, జక్కుల



వీరయ్య, దేవరం అనిత రెడ్డి, కంకణాల పుల్లయ్య, కొత్తూరు క్రాంతి, షేక్ అనీఫ్ పోతుల జ్ఞానయ్య, కస్తాల దిల్, కష్టాల సైదులు, రడపుంగు రాము, కష్టాల రవీందర్, పాశం కోటమ్మ, బొడ్డు గోవిందరావు, రజాక్ బాబా, జక్కుల సుజాత తోట ఎల్లయ్య, సోము శ్రీనివాసరెడ్డి, శీలం సైదులు ఆటో రాము, పెయింటర్ రాము, చినగాని వినయ్ హనుమంతు, కీలుకాని వినయ్, తదితరులు పాల్గొన్నారు

# బూరుగడ్డ దేవాలయంలో పంచామృత అభిషేక కార్యక్రమం

హుజూర్ నగర్ జులై 8 నిజం చెపుతాం న్యూస్ బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములు క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును మంగళవారం సమయము ఉదయం 9-00 గంటలకు చేయించిన వారు లియరగాని గురవయ్య ధర్మపత్ని మంగమ్మ దంపతులు హుజూర్నగర్ వాస్తవ్యులు, ఈ కార్యక్రమానికి సహకరించిన వారుగింజల నరేందర్ రెడ్డి వాసంతి దంపతులు. ఈ కార్యక్రమంలో:- ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్



కుమారా చార్యులు, పి శ్రీనివాసచార్యులు. మరియు సురభి సైదులు. మాడుగుల లింగయ్య. సందీప్ కుమార్. రాములు. ప్రదీప్ వర్మ. ముడుంబై లక్ష్మి. అనసూర్యమ్మ. నాగమణి. పుష్ప. అరుణమ్మ. రజిని. ఆవనిజ. నీరజ. మరియు ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# మండలంలోని రైతులు అందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకోవాలి.

## - వ్యవసాయ అధికారి జావీద్.

నేరేడుచర్ల జూలై 8( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి మగళవారంవ్యవసాయకార్యాలయంలోమాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ అనే పథకాన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలలో లబ్ధి పొందడం కొరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వంసహకారంతోనిర్వహించబడుతున్నది. ఈ పథకం కింద పట్టా పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు కూడా నమోదు చేసుకోవాలినమోదు చేసుకోవడానికి 1. రైతు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ 2. ఆధార్ కార్డు జిరాక్స్, 3. ఆధార్ కార్డుతో అనుసంధానమైన ఫోన్ నెంబర్ తీసుకుని సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలి.ప్రస్తుతానికి "పీఎం కిసాన్ పథకం కింద నగదు లబ్ధి పొందడం కొరకుఫార్మర్రిజిస్ట్రీతప్పనిసరి"చేయనైనది కాబట్టి ప్రతి రైతు కూడా నమోదు చేసుకోవాలి. నేరేడుచర్ల మండలంలో గత 45 రోజులుగా



గ్రామాల వారిగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారంరోజు నేరేడుచర్ల మండలంలో దిర్శించర్ల రైతు వేదిక నందు, చిల్లేపల్లి రైతు వేదిక నందు క్యాంపులు నిర్వహించడం జరిగింది.కావున మీ తరఫున రైతులు అందరికీ కూడా తెలియపరచి ఫార్మర్ రిజిస్ట్రీ పథకం కింద నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ మండల స్థాయి శిక్షణా తరగతులు

నేరేడుచర్ల, జులై 8(నిజం చెపుతాం న్యూస్): ఈనెల 10న జరిగే సిపిఎం పార్టీ నేరేడుచర్ల మండల స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని నేరేడుచర్ల మండల సిపిఎం పార్టీ కార్యదర్శి సిరికొండ శీను అన్నారు. మంగళవారం పెంచికల్ దిన్న సిపిఎం కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి కార్మికుడు కర్షకులు, రైతు కూలీలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, భవన నిర్మాణ కార్మికులు , అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 10న జరిగే మండల స్థాయి సిపిఎం పార్టీ శిక్షణ తరగతుల్లో నిర్ణయించిన ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలన్నారు. రాబోయే కాలంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి నాగేశ్వరరావు, అల్వాల శ్రీధర్, సైదులు, కట్ట మధుబాబు, బుడిగ




ధనుంజయ, మచ్చ సోమయ్య, సిరికొండ చిన్న శ్రీనివాసు, బొప్పన విలోచనారాణి, పాలకూరి రాములమ్మ ,పర్సనబోయిన సైదులు, మడుపు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు

## - ఒక చెట్టు ప్రతి తల్లి పేరున కార్యక్రమం.

నేరేడుచర్ల, జులై 8 (నిజం చెపుతాం న్యూస్):తేది : 08/07/2025 న, పీఎంశ్రీ జిల్లా ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన మంగళవారంతల్లిదండ్రుల ఉపాధ్యాయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.. ముఖ్య అతిధిగా ఎ.పీ.సీ.చైర్మన్ ఇంజమూరి శ్రావణి పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులు భాధ్యత విస్మరించరాదనీ.. వారి సహకారతోనే ఉ పాధ్యాయులు విద్యార్థుల భవిష్యతకు బాటలు వేయగలరని అన్నారు.. ఇట్టి కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనటం జరిగింది.. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు ప్రసంగిస్తూ.. పాఠశాలలో (%జూజ% 2025 ) 100% రిజల్ట్స్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలు గణనియంగా ఉపాధ్యాయులు అందించారాని.. విద్యార్థుల క్రమశిక్షణ.. పాఠశాలలో పీఎంశ్రీ స్కీమ్ లో భాగంగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై జరుగుతున్న పలు రకాలైన కార్యక్రమాలు వివరించారు.. విద్యార్థుల నమోదు గణనియంగా పెరగడంపట్ల హర్షం వెలిబుచ్చారు. కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు పలు రకాల సూచనలు ఇవ్వడం




జరిగింది.. గణిత సహోపాధ్యాయుడు కొణతం వెంకట్ రెడ్డి సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు (54) డైరీ అందించారు. తదుపరి "ఒక చెట్టు ప్రతి తల్లి పేరున" అనే కార్యక్రమములో భాగంగా విద్యార్థుల తల్లులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది..ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్, జానకి రాములు శౌరి, భానుమతి, అన్నపూర్ణ, మాధవి, హఫ్రాన్, నరసింహ రావు వెంకట్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, బాలు, రామూర్తి, బికోజీ, నాగమణి, శ్రీనివాస రావు మొ: అందరూ పాల్గొన్నారు..

# ఆషాడ మాసం-గోరింటాకు సంబరాలు





## - సంస్కృతి సాంప్రదాయానికి గోరింటాకు మహిళలకుఒక ప్రత్యేక పండగ.

నేరేడుచర్ల, జులై 8(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల పట్టణంలో ఆషాడ మాసం సందర్భంగా మహిళలందరూ గోరింటాకు వేడుక జరుపుకున్నారు గోరింటాకు అనేది మన సాంప్రదాయానికి సంస్కృతి ప్రతీక ఏ పండగ అయినా వేడుకైనా శుభకార్యాలలో ముందుగా గోరింటాకు పెట్టుకోవడం మన సంస్కృతి గోరింటాకు అంటే గౌరీ ఇంటి ఆకు గౌరీదేవి చిన్నతనంలో ఆడుకుంటూ రజస్వరాలు అవుతుంది ఆ సందర్భంగా భూమి మీద పడ్డ రక్తపు బిందువు ద్వారా మొలచిన గోరింటాకు మొక్క కాబట్టి ప్రతి శు భకార్యంలో గౌరీదేవికి ప్రత్యేకత గోరింటాకు మగువలందరూ ఎంతో ఇష్టంగా పెట్టుకుంటారు అంత విశిష్టత కలిగిన గోరింటాకు ఎన్నో ఔషధ గుణాలు కూడా ఉన్నాయి అలాంటి వేడుకను ఎంతో ఆనందంగా మగువలందరూ ఆషాడమాసం రాగానే గోరింటాకు వేడుక జరుపుకుంటారు ఇది శుభానికి ఆరోగ్యానికి సంబంధించిన మన భారతీయ సంస్కృతి ఈ కార్యక్రమంలో వీరవెల్లి శ్రీలత, గెల్లి లక్ష్మి, అనురాధ,రాచకొండ స్వాతి,యాద సంతోషి, పోలిశెట్టి ధనలక్ష్మి, గెల్లిఅనుష,యాద స్వాతి,గెల్లీలత,శ్రీలక్ష్మిదేవరశెట్టి ,చీదర్ల గోపిక, తదితరులు పాల్గొని ఘనంగా వేడుకను జరుపుకున్నారు.

# విద్యార్థులకు 20వేల రూపాయల మెటీరియల్ పంపిణీ

నేరేడుచర్ల, జులై 8(నిజం చెపుతాం న్యూస్):కీర్తిశేషులు అన్నపురెడ్డి వీరారెడ్డి గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు అన్నపురెడ్డి లక్ష్మారెడ్డి గారు అన్నపురెడ్డి వీరారెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారం నందు చదువుకుంటున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులకు అందరికీ 20,000 రూపాయల విలువైన బూట్లు, బెల్టు మరియు టై అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం. బాలు ఎ పీసీ చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు లక్ష్మారెడ్డి కి వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, సురేందర్, కృష్ణవేణి, గోవిందరాజు, ఉమాపతి రెడ్డి, స్రవంతి మరియు పద్మజ లు




పాల్గొనడం జరిగింది

# కుషాయిగూడ పిహెచ్ సీ లో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 8 (నిజం చెపుతాం) కుషాయిగూడ పీహెచ్ సి (జమ్మిగడ్డ) లో మంగళవారం బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసి) వారు పిహెచ్ సీకి స్క్రీనింగ్ మిషన్ ను అందజేసారు.డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ శోభ మాజీ ఎమ్మెల్యేలు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ బేతి సుభాష్ రెడ్డి, ఎంబీసీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, పియూష్ మిట్టల్, మంకెనా శ్రీనివాస్ రెడ్డి, మహితా డైరెక్టర్ పి.రమేష్ శేఖర్ రెడ్డి పిహెచ్ సీ




ఇంచార్జ్ డాక్టర్ రమాదేవి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 8 (నిజం చెపుతాం) ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్ లో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ (డీసీ) ఆంజనేయులు తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. దేవేందర్ నగర్ కాలనీ లో నెలకొన్న ప్రధాన సమస్య డ్రైనేజీ వ్యవస్థ స్ట్రీట్ లైట్ అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణం వాటర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ కు ప్రైమరీ స్కూల్ మంజూరు





**- సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాలనీవాసుల పాలాభిషేకం**
**- కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జులై 8 (నిజం చెపుతాం) ఉప్పల్ డివిజన్ లోని దేవేందర్ నగర్ నగర్ కాలనీకి ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ మంజూరు అయింది. దీంతో కాలనీవాసులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఉప్పల్ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీకి అందుబాటులో ప్రభుత్వ స్కూళ్లు లేవు. ఇదే విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రైమరీ స్కూల్ ను మంజూరు చేయించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు,దేవేందర్ నగర్ కాలనీ వాసులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు.%జ%కార్యక్రమంలో రఫీక్, లూకాస్, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, అలీం, వెంకట్ రెడ్డి, గరిక సుధాకర్, ఎం.జంగయ్య, సందీప్, భాస్కర్, శగా శ్రీధర్, జంగయ్య, సతీష్ గౌడ్, జి స్వామి కె స్వామి, నాగమల్లయ్య, శంకర్ గౌడ్, రాములు, గణేష్, అశోక్, సుధాకర్, మధు, ప్రశాంత్, సునీత, మధు నాయక్, లక్ష్మణ్, ఆదిల్, అక్రమ్, నజీమ్, లత,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బిజెపి ఓబిసి మోర్చా గీత సెల్ కన్వీనర్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై8 ( నిజం చెపుతాం ) ఉప్పల్ నియోజకవర్గం తెలంగాణ బిజెపి రాష్ట్ర గీత సెల్ కన్వీనర్ పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా గౌడ సెల్ నాయకులు రాష్ట్ర నాయకులు నాని గౌడ్ తీగల రామన్న గౌడ్ నితీష్ బాబు నరసింహ రెడ్డి పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్ కు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు



# చెప్పింది చేయడం చేసేది చెప్పడం వైయస్సార్ లక్షణం,

**- కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 8 (నిజం చెపుతాం)చర్లపల్లి డివిజన్ లోని భరత్ నగర్లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ "వైఎస్సార్ ప్రజల పాలనకు సజీవ ప్రతీక, రైతు బిడ్డలకు ధైర్యదాయక నేత, నిరుపేదల ఆశాజ్యోతి. ఆరోగ్యశ్రీ, 108 వంటి అనేక ప్రజాహిత పథకాలతో అనేకమందికి జీవనోపాధి కలిగించిన మహానాయకుడు. ఆయన



సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు


# 33/11కె.వి. బ్రేక్ డౌన్ ను పరిశీలించిన డి.ఈ. డి.ఎల్. నర్సింహా రావు.

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 08 (నిజం చెపుతాం) నారాయణపేట పట్టణం భీమండి కాలనీ దగ్గర సోమవారం 33/11 కె.వి. మెయిన్ లైన్ బ్రేక్ డౌన్ అయినందున జిల్లా కేంద్రానికి వచ్చే లైన్ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ అంతరాయం లేకుండా వెంటనే అప్పక్ పల్లి నుండి వచ్చే నారాయణపేట - 1 పీడర్ నుండి సప్లయ్ ను పునరుద్ధరణ చేశారు. నారాయణపేట మండలం అప్పక్ పల్లి 132. కె.వి. ఉప విద్యుత్ కేంద్రం నుండి వచ్చే 33/11 కె.వి. నారాయణపేట 2 లైన్ బ్రేక్ డౌన్ ను



స్థానిక ఏ.ఈ. మహేష్ గౌడ్ సిబ్బంది ని తీసుకుని వెళ్లి లైన్ వెంబడి ఈ అంతరాయాన్ని గుర్తించారు. విషయం తెలుసుకున్న నారాయణపేట డి.ఈ. డి.ఎల్. నర్సింహా దగ్గర ఉండి ఈ బ్రేక్ డౌన్ పునరుద్ధరణకు చేయించారు. 33/11 కె.వి. లైన్ డి.పి. దగ్గర లైన్ ఏ.వి.స్విచ్ క్లాంప్ డ్యామేజ్ అయినందున వాటిని గుర్తించి నూతన క్లాంప్ ను అమర్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏ.ఈ. మహేష్, ఎల్.ఐ. వెంకటన్న, లైన్ మెన్ పోలెమోని గోవింద్ రాజు , మురళీ , జె.ఎల్.ఎమ్ . సునీల్, ఆర్టీజన్ శశికాంత్, మహమ్మద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు లో ఉన్న భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ ఆపాలని ఊరుకొండపేట మహిళా రైతు ఆత్మహత్య ప్రయత్నం.





**-అక్రమ రిజిస్ట్రేషన్ ఆపాలని మహిళా రైతు ఆవేదన.**
**-కోర్టు పరిధిలో ఉన్న రిజిస్ట్రేషన్ ఎలా?.**
**-పోలీసుల తర్వాత సద్దుమణిగిన సమస్య.**
**-ఆర్టీవో రిఫర్ చేశాను. రెండు రోజుల గడుపు ఇచ్చాను తాసిల్దార్ యూసఫ్ అలీ తెలిపారు.**

ఊర్కొండ న్యూస్ 8 నిజం చెపుతాంనాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం మండల పరిధిలోని ఉరుకొండ పేట శివారులో గల220 సర్వే నెంబర్లు ఉన్న తమ వ్యవసాయ భూమి కొంతమంది అధికారి పార్టీ నాయకులు అక్రమంగా రిజిస్టర్ చేసుకున్నారంటూ కొండపేట గ్రామానికి చెందిన మహిళ రైతు కాయితి శశికళ శేఖర్ రెడ్డి ఊరుకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ఆత్మహత్య ప్రయత్నం చేయడం మండలంలో చర్చనీయశీ%శీ%గా మారింది. మండలంలోని ఉరుకొండ పేట గ్రామానికి చెందిన మహిళ రైతు శశికళ గ్రామ శివారు సర్వేనెంబర్ 220లో తమకు ఉన్న భూమిని కొంతమంది అధికార పార్టీ నాయకులు అక్రమంగా కబ్జా చేసి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని. అక్రమ రిజిస్ట్రేషన్ నిలిపివేయాలంటూ బాధ్యత మహిళ రైతు తహసీల్దార్ కార్యాలయం ముందు వాగ్దానానికి దిగారు. ఈ విషయంలో స్పందించిన తాసిల్దార్ యూసుఫ్ అలీ భూమి రిజిస్ట్రేషన్ విషయంలో స్లాట్ బుకింగ్ అయిన తర్వాత ఆపడం కుదరదని. మహిళా రైతు ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడడం చూసి స్పందించిన తహసిల్దార్ బాధ్యత మహిళా రైతును రెండు రోజుల కదుపు ఇస్తూ. ఈ విషయాన్ని కల్వకుర్తి ఆర్డీవోకు రిఫర్ చేసినట్టు తెలిపారు. మహిళ రైతు తాసిల్దార్ కార్యాలయం ముందు ఆత్మహత్య యత్నం చేయడంతో. కార్యాలయం ఆవరణలో గందరగోళంగా మారింది. స్థానిక ఎస్సై కృష్ణదేవరా. పోలీస్ సిబ్బంది రంగ ప్రవేశం చేయడంతో సమస్య సద్దుమణిగింది

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

జనగామ జిల్లా జూలై 8 ( నిజాం చెపుతా%శీ%)మంగళవారం రోజున జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్ పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు.బచ్చన్నపేట మండలంలో కేసిరెడ్డిపల్లి, బండా నాగారం గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పలకలు, పండ్లు అందించి, కేక్ కట్ చేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ను అధికారంలో నిలిపి ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధికి సంక్షేమనికి నిదర్శనమైన పథకాలను రైతులకు ఉచిత కరెంటు, ఆపధకాలంలో వున్నవారికి 108 వాహనం సర్వీస్, పేదల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ, ఇండ్లు లేని నిరుపేదలుకు ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరవేసి వారధి మీసేవ, భూములపైన సమగ్ర సర్వే చేయించి తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఆర్ ఓ ఆర్ చట్టం ఇలాంటి ఎన్నో




పథకాలను భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసి,అమలు చేసిన గొప్ప నేత అని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి నీటిపారుదలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తెలంగాణలో ప్రాణహిత చేవెళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో యాసరపు కరుణాకర్, జరిపోతుల శ్యామ్, తాండ్ర నవీన్, తాండ్ర నవీన్ కుమార్, గణిపాక గణేష్, ఎర్రవెల్లి సుధాకర్, ఎర్రవెల్లి అజయ్, పసుల అరుణ్, తదితరులు పాల్గొన్నారు

# నారాయణపేట జిల్లాలో అఖిల భారతీయ విద్యా పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 8(నిజం చెపుతాం) అఖిల భారత విద్యార్థి పరిషత్ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవ జాతీయ విద్యార్థి దినోత్సవందర్భంగా ఈరోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో మహా ర్యాలీ , బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లిరాష్ట్ర కార్య సమితి సభ్యులు కమల్ సురేష్ మాట్లాడుతూ జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశం కోసం జాతీయవాద యువకులను తయారుచేయడ0 జాతీయ పునర్నిర్మాణం ధ్యేయంగా ఏబీవీపీ ఆవిర్భవించి 77 వసంతాలు పూర్తి చేసుకొని ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఈరోజు వరల్డ్ నెంబర్వన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా ఎదగడం జరిగింది . దేశంలో అన్ని కళాశాలలో విశ్వవిద్యాలయంలో విస్తరించి పేద గ్రామీణ విద్యార్థుల గొంతుకగా ఏబీవీపీ నిలుస్తుంది .నేషన్ ఫస్ట్ ఫిలాసఫీలో భాగంగా నరహంత కనెక్సలైట్లు తో పోరాడి దాదాపుగా 40 మంది కార్యకర్తలను పోగొట్టుకున్న ఏమాత్రం వెనుకడుగు వేయకుండా అమరుల ఆశయ సాధన కోసం నేషన్ ఫస్ట్ ఫిలాసవిని విద్యార్థి యువకుల్లో నింపుతూ దేశపునిర్మాణంలో భాగస్వామ్యం చేస్తుంది ఈ దేశంలో జాతీయ జెండా కోసం ప్రాణాలర్పించినటువంటి ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ.జాయిన్ ఇండియన్ ఆర్మీ ఇఫ్ నాట్ స్టూడెంట్ ఆర్మీ అనే మోటోతో నేటి యువతకు ఆర్మీలో చేరే అవకాశం కోల్పోతే విద్యార్థి సంస్థ ఆర్మీ అయినా ఏబీవీపీలో చేరి దేశ సేవలో నిమగ్నం కావాలని యువతకు పిలుపునిస్తుంది . అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా నా రక్తం నా తెలంగాణ ,హరిత తెలంగాణ, రణభేరి మరియు తెలంగాణ సాధన కోసం మహాపాదయాత్ర చేపట్టి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించడం జరిగింది . ఈ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు రావాల్సిన 8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల గురుకులాలలో పక్కాభవనాలు, విశ్వవిద్యాలయాల్లో టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది మరి ముఖ్యంగా నారాయణపేట కేంద్రంగా ఉన్నత విద్య చదవాలంటే నారాయణపేట యువకులకు స్థానికంగా లా కళాశాల ,పీజీ మరియు అగ్రికల్చర్ లాంటి కళాశాలలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నారాయణపేట పట్టణంలోనీ లైన్స్ క్లబ్ నుండి ప్రారంభమై సత్యనారాయణ చౌరస్తా దగ్గర నుండి సెంటర్ చూపులో బహిరంగ సభతో 1500 వందల మంది విద్యార్థులతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి సతీష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేష్ నగర ఎస్ ఎఫ్ డి ఇంచార్జ్ రేణుక, ఇంతియాజ్, చరణ్ రెడ్డి, అరుణ్, ఓంకార్, మురళి, వంశీ, ఆదర్శ్, అనిల్, సంతోష్, రేవంత్, ఇతర కార్యకర్తలు పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..




# హైదరాబాద్‌లో ముగిసిన బాంబు స్క్వాడ్ తనిఖీలు..

మంగళవారం హైదరాబాద్ నగరంలో తీవ్ర కలకలం రేగింది. నగరంలోని సిటీ సివిల్ కోర్టు, జడ్జి ఛాంబర్స్, జింఖానా క్లబ్, రాజ్‌భవన్ వంటి నాలుగు కీలక ప్రాంతాల్లో బాంబులు పెట్టామంటూ వచ్చిన ఈ-మెయిల్స్ పెను సంచలనం సృష్టించాయి. ఈ బెదిరింపులతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే రంగంలోకి దిగి గంటల తరబడి సోదాలు నిర్వహించారు.అబీదా అబ్దుల్లా' అనే పేరుతో ఉన్న ఈ-మెయిల్ ఐడీ నుంచి ఈ బెదిరింపు సందేశాలు వచ్చాయి. సిటీ సివిల్ కోర్టు, జింఖానా క్లబ్‌లలో ఆర్‌డీఎక్స్, ఐఈడీ వంటి శక్తివంతమైన పేలుడు పదార్థాలు అమర్చామని, అవి కొద్దిసేపట్లో పేలిపోతాయని మెయిల్‌లో హెచ్చరించారు. దీంతో అధికారులు వెంటనే కోర్టు కార్యకలాపాలను నిలిపివేసి, న్యాయవాదులు, సిబ్బంది, ప్రజలను ప్రాంగణం నుంచి ఖాళీ చేయించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఘనంగాతిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 08 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కేంద్రంలోని బహార్ పేటలో ఉన్న శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. సోమవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు, దేవాలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి శివాజీనగర్ నుండి బహార్ పేట వరకు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో దారి పొడువున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అసంపూర్తిగా అనేక పనులు ఉన్నాయని దేవాలయ నిర్వాహకులు తన దృష్టికి తీసుకవచ్చారని, ఆయా పనులను పూర్తి చేసేందుకు త్వరలోనే ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డిని,



ఫౌండేషన్ సభ్యులను శాలువలతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, మన్నె గోపాల్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, నర్సింహ, ఎం.సంతోష్, అశోక్, నందుకుమార్, నాగురావు, కృష్ణ యాదవ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ఆర్ 76 వ జయంతి వేడుకలు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 08(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి స్వగృహంలో మంగళవారం రోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి ప్రజల నేత డాక్టర్ వైయస్ రాజశేకర్ రెడ్డి గారి 76వ జయంతి పురస్కరించుకొని వారి జయంతి వేడుకల్లో పాల్గొన్న వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులార్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మెన్ రియాజ్, పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శిఅనంతరం ఎమ్మెల్యే పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడ్డారని కొనియాడారు రాజకీయాల్లోకి అడుగు పెట్టినప్పటి నుండి కూడా ప్రజల శ్రేయస్సు కోసమే పని చేసారని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమం లొ వారితో పాటు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ దారం శంకర్ సెట్,రమేష్ చౌహన్,



పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,యాదవ రెడ్డి మాజీ సర్పంచ్,మజీద్ మాజీ కౌన్సిలర్, శంకర్ ముదిరాజ్,ఈశ్వరప్ప మాజీ సర్పంచ్,అశోక్ రావు,సర్దార్ నాయక్, శ్రీనివాస్ నాయక్, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతా...

### - బుగ్గారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సతీష్

జగిత్యాల, జులై 8 (నిజం చెపుతాం )జగిత్యాల జిల్లా బుగ్గారం ఎస్సైగా గొంగటి సతీష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం పాటుపడుతానని, అలాగే అసాంఘిక కార్యకలాపాలను అందరి సహకారంతో అరికడుతానని బుగ్గారం నూతన ఎస్సై గొంగటి సతీష్ అన్నారుఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిసై బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దన్నారు.మద్యం సేవించి,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపవద్దని చెబుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని పేరెంట్స్ కు సూచించారు.డ్రగ్స్, గంజాయి, జూదం వంటి వాటిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, ఈవ్ టీజింగ్ చేసే వారిపై చర్యలు




తప్పవని ఎస్సై హెచ్చరించారు.బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంచానియా సంఘటనలు జరిగిన పోలీసుల దృష్టికి తీసుకురావాలనీ ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గ్రంథాలయ భవనము ( మొదటి అంతస్తు) ప్రహరీ గోడ నిర్మాణం కొరకు 60 లక్షలు మంజూరు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 08(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని తహసిల్దార్ గ్రౌండ్ ఆవరణలో గల గ్రంథాలయం లో నూతనంగా గ్రంథాలయ భవనము(మొదటి అంతస్తు) ప్రహరీ గోడ నిర్మాణం కొరకు 60 లక్షల రూపాయలు మంజూరు అయిన సందర్భంగా మంగళవారం రోజు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మెన్ రియాజ్అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని గ్రంథాలయం ఏర్పాటు చేయడమే కాకుండా గ్రంథాలయంలో ప్రతి ఒక్క పుస్తకాన్ని చదువుకోడానికి వచ్చిన విద్యార్థుల కోసం కావలసిన వసతులు అన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు త్వరలోనే నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 50 సంవత్సరాల వార్షి కోత్సవాలలో భాగంగా నీట్ కోసం ప్రిపేర్ అయ్యే విద్యార్థుల కోసం ప్రత్యేక కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ గారు నియమితులైన మొదటి రోజే వారి నివాసానికి వెళ్లి మొదటగా మా నారాయణఖే నియోజకవర్గ ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని మా నియోజకవర్గానికి గ్రంథాలయం ఉంది కానీ దానిలో విద్యార్థులు ఎక్కువ మొత్తంలో చదువుకోడానికి వస్తున్న



సందర్భంగా స్థలం అనుకూలంగా లేనందున మాకు దానిపై మొదటి అంతస్తును నిర్మించాలని వారిని అడగగానే మొట్టమొదటిగా తెలంగాణలో మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా రియాజ్ గారికి నారాయణఖేడ్ నియోజకవర్గా ప్రజల తరఫున విద్యార్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వసుంధర, నియోజకవర్గనికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాండురంగ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 08(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గం శంకరంపేట్(అ)పట్టణంలోని శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయంలో శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి వార్ల కళ్యాణానికి హాజరై స్వామివారిని దర్శించుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, ఉత్తలూరు మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు మల్గొండ శేఖర్, ఆలయ బాధ్యులు ఎర్ర శ్రీహరి, మంగలి రాజేష్, జిన్న సాయిరాం,దేవయ్య, రమేష్ రాథోడ్, ఉప్పరి రాములు, పల్లెబోయిన ప్రశాంత్, బొగ్గుల నవీన్, పల్లెబోయిన జయరాజ్, బెస్త పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

### - వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ జూన్ 8 (నిజం చెపుతాం)బీ ప్రజా సేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్థ నిఖర్సైన నేతల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అగ్ర గణ్యులని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. 76 జయంతి సందర్భంగా షాద్ నగర్ చౌరస్తాలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మైనార్టీ నాయకుడు మహ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై అనంతరం వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొనిరావడానికి మండు వేసవిని కూడా లెక్క చేయకుండా రాష్ట్రమంతా పాదయాత్ర చేసి పార్టీకి అధికారాన్ని కట్ట బెట్టిన ధీశాలి అని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై. ఎస్.రాజశేఖర్ రెడ్డి పేరు స్పురణకు రాగానే ముందుగా అందరికి గుర్తుకు వచ్చేది అయన పంచె కట్టనీ,తెలుగు సంప్రదాయం అంటే ఆయనకు ఎక్కడలేని గౌరవం, అభిమానం అని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడ్డారనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు రఘు నాయక్, కృష్ణ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, జ్ఙుమద్



ఖాన్, ఇబ్రహీం, అందే మోహన్ ముదిరాజ్, వర్ష గౌడ్, కృష్ణవేణి, మురళీమోహన్(అప్పి), శ్రీనివాస్ యాదవ్, రఘుమా రెడ్డి, వెంకట్ కృష్ణ రెడ్డి, బాలరాజు గౌడ్, కొప్పునూరి ప్రవణ్,పులి మామడి రాజేష్ గౌడ్, మాధవులు, జయ ప్రకాష్, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్,అందే శ్రీకాంత్, ప్రదీప్ ముదిరాజ్, సాయి కుమార్, మంగ అశోక్, కరుణాకర్, లింగారం యదయ్య , మహబూబ్, నెహ్రూ నాయక్, బాల గంగాధర్ తిలక్, ఇస్సాక్, రవి కుమార్, అన్వర్, శంకర్, లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలతో పొంచి ఉన్న ప్రమాదం

### - పట్టించుకోని అధికారులు.. మాజీ జెడ్పిటిసి పగడాల రవితేజ..

మాడ్గుల జులై 08 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో గత కొన్ని యేండ్ల నుండి రెడ్డిపురం వెళ్లే దారి సమీపంలో మాజీ జెడ్పిటిసి పగడాల రవితేజ వ్యవసాయ పొలంలో చేతికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదం జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు.ఈ విషయంపై సంబంధిత అధికారి ఏఈ శ్రీనివాస రావు ను పలుమార్లు బతిమిలాడిన ప్రయోజనం లేదని ఆయన వాపోయారు.ఒక మాజీ ప్రజా ప్రతినిదీనే సమస్యను పలుమార్లు సంబంధిత అధికారి దృష్టికి తీసుకపోయినా సమస్య పరిష్కారానికి చోరవ చూపకపోవడంతో సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజా ప్రభుత్వంలో అధికారుల పనితీరు ఎలా ఉందో తెలుస్తుందని ఆయన వాపోయారు.ఈ విషయంపై ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు చొరవ



చూపి చేతికి అందే ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి మూగజీవాల ప్రాణాలను,మనుషుల ప్రాణాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విషయంపై విద్యుత్ అధికారులు ఎలా స్పందిస్తారో మరో కథనంతో పాఠకుల ముందుకు.

# మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

### - రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాండి వెంకయ్య..

మాడ్గుల జూలై 08 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో ఈనెల 11న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపకు ముఖ్య అతిథులుగా హాజరవుతున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పర్యటనను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాండి పెంటయ్య కోరారు.రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల ఎస్సీ సెల్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ అభిమానులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా హైదరాబాదులోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా మంగళవారం



కలిసినట్లు వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ పిహెచ్ఎస్ కోల్కులపల్లి విద్యార్థులకు ప్లేట్ల వితరణ

మాడ్గుల జులై 08 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి గ్రామానికి చెందిన తెరేటిపల్లి రామ్మోహన్ అరుణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల120 మంది విద్యార్థిని విద్యార్థులకు వారు సమకూర్చిన ప్లేట్లను మంగళవారం అమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులతో కలిసి ప్లేట్ల వితరణ



# గోల్కొండ శ్రీ జగదాంబిక మహాంకాళి (ఎల్లమ్మ తల్లీ) అమ్మవారి హుండీ లెక్కింపు...

### - 3,27,654 మూడు, నాలుగవ పూజలకు హుండీ ద్వారా వచ్చిన ఆదాయం ఆలయ ఈవో వసంత...

గండిపేట్, జులై 8 (నిజం చెపుతాం): గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి హుండీ ని మంగళవారం దేవాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ కమిటీ వసంత తెలిపారు. హుండీ లెక్కింపులో 3 లక్షల 27వేల 654 రూపాయలు మూడు, నాలుగో పూజకు వచ్చిన భక్తులు హుండీలో వేసిన రూపాయలని పేర్కొన్నారు. ఇప్పటివరకు అమ్మవారికి నాలుగు పూజలు నిర్వహించినట్లు ఈవో తెలిపారు. అయితే మొదటి రెండు పూజల్లో 3 లక్షల 29వేల 252 రూపాయలు వచ్చినట్లు అయితే అమ్మవారి నాలుగు పూజలకు గాను భక్తులు వేసిన కానుకలు మొత్తము 6 లక్షల 56వేల 916 రూపాయలు ఉండి ద్వారా వచ్చినట్లు వసంత తెలిపారు. ఈ ఉ



ండి లెక్కింపులో దేవాదాయ శాఖ అధికారులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ యువ నాయకుడు సంతోష్ గౌడ్, తదితరులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో గోషామహల్ సర్కిల్ పరిధిలో కూల్చివేతలు....





### - అక్రమ నిర్మాణాలు చేపడుతే కూల్చివేతలు తప్పవు ఎసిపి రమేష్...

గండిపేట్, జులై 8 (నిజం చెపుతాం): గోషామహల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం ఎసిపి రమేష్ హెచ్చరించారు. మంగళవారం గోషామహల్ పరిధిలోని అక్రమ నిర్మాణాన్ని జిహెచ్ఎంసి సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక పోలీసుల సహాయంతో కూల్చివేతలను చేపట్టారు. గోషామహల్ సర్కిల్ పరిధిలో ని మహారాజ్ గంజ్ లో స్టిల్ ప్లస్ టు పర్మిషన్ తీసుకుని, మరో రెండు ఫ్లోర్లు అదనంగా అక్రమ నిర్మాణం చేపట్టగా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేశారు. ఈ సందర్భంగా ఎసిపి రమేష్, సెక్షన్ ఆఫీసర్ మహేందర్ లు మాట్లాడుతూ అనుమతుల ప్రకారం కాకుండా నిబంధలను ఉల్లంగించి నిర్మాణాలు చేస్తే ఇక ముందు చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అవసరమనుకుంటే క్రిమినల్ కేసులు పెట్టేందుకు కూడా వెనుకాడబోమని వారు హెచ్చరించారు. కాంట్రాక్టర్లు, భవన యజమానులు జిహెచ్ఎంసి అనుమతులు తీసుకొని చట్టపరంగా భవనాలను నిర్మించుకోవాలని వారు తెలిపారు. లేనిపక్షంలో కూల్చివేతలు తప్పని పేర్కొన్నారు. ఈ కూల్చివేతలో జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి




కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ జూలై 8 నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రైమ్ రిపోర్టర్ గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు ఉపాధ్యాయులకు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా అరటి పండ్లు పంపిణీ చేశారు మరియు ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో ప్రధాన ఉపాధ్యాయ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సునీల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు మరియు ఉపాధ్యాయులు దేవ్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటికి పోయినంక తల్లిదండ్రులు పిల్లలకు విద్య మీద అవగాహన చెప్పాలని తల్లిదండ్రులకు కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గుల రాములు కురుమ మల్లయ్య గైని లింగం ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



లోకేశ్వరం, జులై 08 ( నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పి టీఎం తల్లిదండ్రుల సమావేశం మంగళవారం నిర్వహించడంతో లోకేశ్వరం మండలం వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని పాఠశాలలలో పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. అలాగే రాజురలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమావేశం ఏర్పాటుచేసి పిల్లల భవిష్యత్తుపై అభిప్రాయాలు మరియు చర్చలు చేయడం జరిగింది మరియు స్కూల్ ఆవరణలో పిల్లల ప్రగతి ప్రదర్శన తల్లిదండ్రులకు చూపించడం జరిగింది.స్కూల్ సమస్యల మీద చర్చలు జరిపారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకారం చేయాలని కోరారు. అలాగే ప్రగతి ప్రదర్శన పై ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్త గౌడ్,ఉప సర్పంచ్ ప్రవీణ్ సరస్వతి, కలీమ్,రోహిత్ సిఏలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్‌కు ఘనంగా వీడ్కోలు సత్కారం



లోకేశ్వరం, జులై 08 నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలోని లలిత గత 1991 నుండి విద్యార్థులకు విద్యాభ్యాసం ప్రారంభించి 34 సంవత్సరాలు గా అంగన్వాడి విద్యార్థులకు సేవలు విద్యను అందించి గత నెలలో రిటైర్మెంట్ కావడంతో మంగళవారం అంగన్వాడి సిబ్బంది పద్మజావాణి శిరీష మరియు ఏఎన్ఎం గోదావరి ఆశ వర్కర్లు సవిత లలిత శ్రీలత గ్రామస్తులు మాజీ సర్పంచ్ ముత్త గౌడ్ ఉప సర్పంచ్ ప్రవీణ్ సరస్వతి సిఏలు మధురాని అన్నపూర్ణ దివ్య మరియు తదితర నాయకులు లలిత మేడంకు ఘనంగా సత్కారం చేసి వీడుకోలు తెలిపారు. గత 34 సంవత్సరాలుగా విద్యార్థులకు ఆమె చేసిన సేవలను అభినందించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

### - పేదవారి సొంత ఇంటి కలను సహకారం చేసిన శ్రీ పొంగులేటి శ్రీనన్నా

పాలేరు, జులై 08 ( నిజం చెపుతాం న్యూస్) గత పది సంవత్సరలలో పేదవారికి ఇల్లు రాక తీవ్ర ఇబ్బందులు పడిన పేదవారిని ఆదుకోవాలని వారికి ఇల్లు ఏర్పాటు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయించి పేదవారి సొంత ఇంటి కలను సహకారం చేయించిన మన ప్రియతమా నేత పేదల పెన్నిధి తెలంగాణ రెవిన్యూ, గృహనిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలలో మంత్రి శ్రీనివాసరెడ్డి మంజూరి చేసిన ఇందిరమ్మ ఇల్లను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు.ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులకు అవగాహనా కల్పించినారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరితా గతిలో పూర్తి చేసుకొంటే వెంటనే బిల్లు మంజూరి అవుతాయని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనన్నా గృహ నిర్మాణం శాఖ మంత్రి గా ఉండటం మన అదృష్టం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ ఈవూరి శ్రీనివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కానమర్లపూడి రాము, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు తమ స్వశక్తితో ఎదగాలి





### - కొత్త సంఘాలు ఏర్పాటు
### - 15 నుండి 60 ఏళ్ల వయస్సు వరకు సంఘాలలో చేర్పించాలి
### - గతం లో సాధించిన విజయాలకు అనుగుణంగా ముందుకు సాగాలి
### - వన మహోత్సవం లో సభ్యులు అందరు పాల్గొనాలి
### - డీపీఎం రమాకాంత

తలమడుగు జులై 08( నిజం చెపుతాం ప్రతినిధి ) : అర్హతలు కలిగిన ప్రతి మహిళను సంఘం లో చేర్పించే బాధ్యత అందరం తీసుకోవాలని గ్రామీణభివృద్ధి శాఖ ఐబీ డీపీఎం రమాకాంత అన్నారు. మంగళవారం స్థానిక వసుందర మండల సమాఖ్య భవనం లో ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమం లో మహిళా సమాఖ్య సభ్యులు ఏపీఎం లతో కలసి పాల్గొన్నారు ఈ సందర్భంగా డీపీఎం రమాకాంత మాట్లాడుతూ మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని ఇందిరమ్మ ఇళ్ల అర్హతలు కలిగి ఉండి ఆర్థిక స్తోమత లేని కుటుంబాలను లక్ష రూపాయల చొప్పున రుణం మంజూరు చెయ్యడం జరుగుతుంది అని తెలిపారు ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాద బీమా రుణ బీమా వర్తింపజేస్తోందన్నారు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు పెట్రోల్ పంపులు నిర్వాహణ పెరిటి కోళ్ల పెంపకం పాల డైరీ ఏర్పాటు వంటివి సభ్యులు నిర్వహిస్తూ ఆర్థికాభివృద్ధి వైపు వెళ్లాలని తెలిపారు మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను చేయడం ద్వారా మహిళా సంఘాల బలోపేతానికి చేయూత అందించామని వివరించారు సంఘాల్లో నమోదు కాని మహిళలను గుర్తించి చేర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య పాదధికారులు సోంబాబు ఐబీ ఏపీఎం కిరణ్ కుమార్ శేఖర్ పలు గ్రామ సంఘాల ప్రతినిధులు సీసీ రమేష్ ఆశమ్మ ఆనంద్ రెడ్డి వివోయే లు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిన పెను ప్రమాదం..





### - పెచ్చులుడిన పాఠశాల భావనము
### - నూతన పాఠశాల ను నిర్మించాలని గ్రామస్తుల డిమాండ్

తలమడుగు జులై 08( నిజం చెపుతాం ప్రతినిధి): ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వ పాఠశాలలో సరిపడా వసతులు కలిపిస్తున్నా ఇంకా కొన్ని పాఠశాల పరిస్థితి ఏమి మారలేదు దానికి ఉదాహరణే తలమడుగు మండలం డోర్లి గ్రామం లోని ఎంపీపిఎస్ ప్రైమరీ పాఠశాలను ఈ పాఠశాల ను పట్టించుకునే నాథుడే కరువయ్యారు ప్రతి యేటా శిథిలావస్థలో ఉన్న పాఠశాలను తొలగించి నూతన పాఠశాలల భవనము నిర్మించాలని గ్రామస్తులు టీచర్స్ పలు మార్లు ఉన్నతధికారుల దృష్టి కీ తీసుకెళ్లిన ఫలితం లేదు మంగళవారం రోజున ఉదయం పాఠశాలలో విద్యార్థుల తల్లితండ్రులతో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు ఒకవైపు మీటింగ్ మరో వైపు పిల్లల చదువు సాగుతున్న సమయం లో ఒక్కసారిగా పాఠశాల స్లాబ్ పెచ్చులు ఊడి పడ్డాయి ఖంగుతిన్న విద్యార్థుల పేరెంట్స్ ఉపాధ్యాయులు పెచ్చులు పడ్డ ప్రదేశం లో పిల్లలు ఎవ్వరు లేకపోవడం తో పెను ప్రమాదం తప్పిందని ఒకవేళ ఆ స్థలం లో పిల్లలు ఉంటే ఘోరమైన అపాయం జరిగి ఉండేదాని తెలిపారు శిథిలావస్థలో ఉన్న ఈ పాఠశాల లో 18 మంది విద్యార్థులు 2 టీచర్స్ వారికీ చదువు నేర్పించడం జరుగుతుంది అని ఇకనైనా పిల్లల జీవితాలను దృష్టి లో ఉంచుకొని పురాతన పాఠశాల ను తొలగించి నూతన పాఠశాల స్కూల్స్ ప్రహరీ గోడ కిచెన్ షెడ్ లను నిర్మించాలని విద్యార్థుల ల తల్లితండ్రులు ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఈ విషయం అయి మండల విద్యాధికారి వెంకట్ రావ్ ని వివరణ కోరగా జరిగిన విషయన్ని ఉన్నతధికారుల దృష్టికీ తీసుకెళ్లడం జరిగింది వారు తెలిపారు

# మద్యానికి బానిసై ఆత్మహత్య...

తలమడుగు జులై 08( నిజం చెపుతాం ప్రతినిధి ) సుంకిడి గ్రామానికి చెందిన కుంటాల ఆశన్న ( 53) మద్యానికి బానిస అయ్యి ఆత్మహత్య చేసుకున్నట్లు తలమడుగు మండల ఎస్సై రాధిక తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం కుంటాల ఆశన్న గత కొన్ని సంవత్సరాల నుండి మద్యానికీ బానిస అవ్వడం వల్ల తాగిన మైకం లో మంగళవారం ఉదయం తన ఇంటి వెనకాల గల పెరటి లో గడ్డి మందు తాగి పడిపోగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం రిమ్స్ కు తీసుకురగా అప్పటికే అయన మరణించినట్లు వైద్యులు తెలిపారు అని మృతుని కొడుకు పిర్యాదు మేరకు కేసు నమోదు చెయ్యడం జరిగింది అని తెలిపారు అదే విధంగా పునాగూడ గ్రామానికి చెందిన మెస్రం అనిల్ ( 30) గత కొంత కాలం మద్యానికి అలవాటు పడ్డాడు మంగళవారం ఉదయం 11. 30 గంటల సమయం లో ఝరి గ్రామ స్మశాన వాటిక వద్ద పురుగుల మందు తాగి పడిపోగా చికిత్స కోసం కుటుంబ సభ్యులు రిమ్స్ కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు అని మృతుని అన్న మెస్రం హనుమంత్ రావ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాధిక తెలిపారు

# స్థానిక ఎన్నికలో సత్తా చాటాలి...



తలమడుగు జులై 08( నిజం చెపుతాం ప్రతినిధి ) రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ అన్ని స్థానాల్లో సత్తా చాటలని దానికి అనుగుణంగా నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఎంపీ గొడం నగేష్ అన్నారు ఇటీవల బీజేపీ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక అయ్యినందున మంగళవారం తలమడుగు మండల బీజేపీ పార్టీ నాయకులు ఎంపీ ని మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సన్మానించారు ఈ సందర్భంగా మండలం లో పార్టీ పటిష్టత గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కనపర్తి చంద్రకాంత్ బోండ్ల వెంకట స్వామి శ్రీనివాస్ రెడ్డి నారాయణ రెడ్డి తోట కిష్టు బర్ల కైలాస్ జోగు మోహన్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# డావైఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి...



భద్రాచలం జులై 8 (నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పాత మార్కెట్ సెంటర్ నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డావైఎస్.రాజశేఖర్ రెడ్డి,జయంతి సందర్భంగా పాత మార్కెట్ సెంటర్ నందు ఆయన విగ్రహానికి పూలమాల వేసి మహనీయుడికి ఘన నివాళులు అర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కరకట్ట పనులు మరియు గోదావరి డ్రైనేజ్ వాటర్ స్లూయిజ్లను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే



భద్రాచలం జులై 8(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : భద్రాచలంలో రామాలయం టెంపుల్ పరిసరి ప్రాంతంలో వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు భాగంగా డ్రైనేజ్ వాటర్ స్లూయిజ్లను, కరకట్ట పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ఐటిడిఏ పిఓ రాహుల్,ఆర్డీవో,ఎమ్మార్వో, మరియు మండల అధికారులు బృందం.ఎమ్మెల్యే,అధికారులతో మాట్లాడి వరద నీరు ఊర్లోకి రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మోటార్లను తెప్పించి అమర్చారు.అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పై అధికారులకి సమాచారం తెలియజేయాలని తెలిపారు.కరకట్ట పనులను నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- తహసిల్దార్ ప్రసాద్.మండల అధికారులతో సమావేశం.**




భద్రాచలం జులై 8(నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: బూర్గంపహాడ్ మండల పరిధిలో 2025 గోదావరి విపత్తుల ప్రాంతంలో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు వరదలకు సంబంధిత విషయంపై మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజలకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటూ వరదప్రభావిత ప్రాంతాల ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు, వరదల పట్ల పలు అంశాల పై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జమలారెడ్డి, ఎస్ఐ2 నాగబిక్షం, ఎంపీఓ బాలయ్య, డాక్టర్ సాహితీ ఎంపి బంజర్, ఏంఈఓ సింహ రాజు, వెటర్నరీ డాక్టర్ రాజేందర్, విద్యుత్ శాఖ ఏఈ ఉపేందర్, సబ్ ఇంజనీర్ రామకృష్ణ రెడ్డి తో పాటు డిప్యూటీ తహసీల్దార్ రషీద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు వారి సిబ్బంది తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్న జాతీయ హ్యూమన్ రైట్స్




పాలేరు, జూలై 08 ( నిజం చెపుతాం న్యూస్ ) ముదిగొండ మండల కేంద్రమైనటువంటి ముదిగొండ గ్రామ నడిబొడ్డును ఉన్న గవర్నమెంట్ హాస్పటల్ నుండి అక్రమ మట్టి రవాణా వివరాల్లోకి వెళితే డిప్యూటీ సీఎం చేసే అభివృద్ధిలో భాగంగా ముదిగొండ గవర్నమెంట్ హాస్పిటల్ కి 50 పడకల ఆసుపత్రి శాంక్షన్ అయ్యింది. దాని నిమిత్తం కాకతీయ బిల్డర్స్ చే పని మొదలుపెట్టారు. ముదిగొండలో ఒక పెద్దాయన ఆ కాంట్రాక్టర్ కి ఇక్కడ నేను ఏదైనా నేను చూసుకుంటాను ఈ నియోజకవర్గం నాది అని భయపెట్టి కాంట్రాక్టర్ వద్దు అన్నా గానీ మట్టి క్రమంగా బయటకు రవాణా చేశారు. దీనిని పరిశీలించిన జాతీయ హ్యూమన్ రైట్స్ ముదిగొండ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ ముదిగొండ మండల తాసిల్దార్ సునీత ఎల్జిబిత్ కి ఫిర్యాదు చేయగా ఆర్ఐ ని పంపించి ఎంక్వయిరీ చేయించారు. ఎంక్వైరీలో కాంట్రాక్టర్ చెప్పిన మాటలు ఇక్కడ లోకల్ లీడర్ ఈ నియోజకవర్గ మాది ఏదైనా నేను చూసుకుంటాను నేను బయటకు మట్టి వద్దు అని చెప్పిన గాని అతను దాదాపు 40 టిప్పర్లు దాకా మట్టి బయటకు తోలారు, మా దగ్గర సీసీ ఫుటేజ్ కూడా ఉన్నది. ఏదైనా అంటే ఆంధ్ర, తెలంగాణ అని విభేదం చూపిస్తున్నారు. మీరు ఆంధ్ర నుంచి ఇక్కడికి వచ్చారు అని అన్నట్లుగా ముదిగొండ ఆర్ఐ వహీదాకి, ముదిగొండ పెద్దమనుషులు మందరపు శ్రీనివాసరావు, మందరపు వెంకన్న, గోకునిపల్లి వీరస్వామికి అలాగే జాతీయ హ్యూమన్ రైట్స్ ముదిగొండ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ కి తెలియజేశారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలు

**- ఎటపాక మండల వైఎస్సార్ సీపీ నాయకులు.**



భద్రాచలం జులై 8(నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎటపాక మండలంలోని తోటపల్లి గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జన్మదిన వేడుకలను ఎట్ట పాక మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ముందుగా జడ్పీటిసి ఉపాసస్మిత వైఎస్ఆర్సీపి మండల అధ్యక్షులు ఆకులవెంకటరామారావు,పూలమాలలు వేసి,నివాళు లర్పించి, అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు మాట్లాడుతూ వైఎస్ఆర్,చేసిన సంక్షేమ పతకాల గురించి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో అభివృద్ధి పనుల గురించి, మాట్లాడడం జరిగింది. అనంతరం గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,1978లో మొదటిసారిగా పులివెందుల నియోజకవర్గం నుంచి ఎన్నికై హారుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం జరిగింది. కడప నియోజకవర్గంలో నుంచినాలుగు సార్లుపోటీ చేసి పార్లమెంటులో అడుగుపెట్టడం జరిగింది.2003లో 1463 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం 2004లో జరిగిన ఎన్నికలలో పులివెందుల నియోజకవర్గం నుంచి 40 వేల ఓట్ల మెజార్టీతో గెలవడం జరిగింది. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్థానాలు రావడంతో వైయస్ రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకోవడం జరిగింది.రాజశేఖర్ రెడ్డి,తనయుడైన వైయస్ జగన్మోహన్ రెడ్డి ట్రాక్ రికార్డును ఎవరో బద్దలు చేయలేరని ఈ సందర్భంగా తెలియజేశారు. 2019 నుంచి రెండు సంవత్సరాల కరోనా కష్టకాలం అయిపోయినాక మిగతా మూడు సంవత్సరాలలో 15 వేల సచివాలయాలు, 11 వేల వార్డ్ క్లినిక్లు 11 రైతు భరోసా కేంద్రాలు, 45 వేల స్కూళ్ల ప్రభుత్వ ఆధునికీకరణ, 32 లక్షల ఇళ్లకు పట్టాలు, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, మరియు 16 లక్షల ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగాలు, విజయవాడ రిటర్నింగ్ వాల్, విజయవాడ ఫ్లైఓవర్, విజయవాడ బెంజ్ సర్కిల్, పది ఫిషింగ్ హార్బర్లు 14 సిపోర్టు 17 మెడికల్ కాలేజీలుఈ బీసీ నేస్తం, 0 వడ్డీ, గోరుముద్ద విద్యా కానుక విద్యా దీవెన వసతి దీవెన వైఎస్ఆర్ వైఎస్ఆర్ చేయూత ఇవే కాకుండా ఇంకా ఎన్నో మెనీ ఫెస్టోలో లేనటువంటి పథకాలను కూడా ఇంప్లిమెంట్ చేసినటువంటి ఘనత మన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కూడా మళ్లీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి కోసం పనిచేసే జగన్,ని సీఎం చేయవలసిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా కార్యకర్తలకు అభిమానులకు సూచించడం జరిగింది ఈ సందర్భంగా తోటపల్లి గ్రామపంచాయతీలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న సన్నీల ప్రసాదరావు కుటుంబాన్ని వైఎస్ఆర్సిపి నాయకులందరూ పరామర్శించి ఆ కుటుంబానికి 25 రైస్ మరియు నిత్యవసర వస్తువులు 2000 రూపాయలు సహాయం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు, జడ్పీటిసి ఉబ్బా సుస్మిత, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ మోసం కన్నా, సర్పంచ్ తెల్లం నవీన్ కుమార్, గొల్ల నరేష్ ఉపసర్పంచ్, తోట శశి కుమార్, కోడూరి నవీన్ కుమార్, ఆకుల దయాకర్,కొప్పుల వెంకటేశ్వరరావు,భోగాల వీరారెడ్డి అన్నెం జయ చంద్రారెడ్డి , అన్నెం ఏడుకొండలు రెడ్డి తామరపల్లి ప్రదీప్, ములకలపల్లి విజయబాబు ధారా రమేష్, కురసం రాజశేఖర్ మోట వంశీ, పూజారి వెంకన్న, ఎర్రగోళ్ల నరసింహారావు, చల్లమని యనమల రమేష్, రాయన్నపేట ఎంపీటీసీ, ప్రభాకర్, ఘంటసాల రవి, ప్రభాకర్, అప్పల్ రెడ్డి, మారాసు నాగేశ్వరరావు, సుకునాయక్ దుర్గ,,కడియాల శేషగిరిరావు అల్లాడి ప్రభాకర్ పుచ్చులపాటి వెంకటేశ్వర్లు, చిలువేరు కోటేశ్వరరావు, మరియు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి ఉత్సవం





పాలేరు, జూలై 08 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రం లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి తో పాటు,నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, పీజు రీయింబర్స్ మెంట్, రైతులకు రుణమాఫీ లాంటి కార్యక్రమాలు అమలు చేసిన గొప్పనాయకుడన్నారు ఆయన మరణించిన తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తున్న ఆయన అడుగు జాడల్లో ముందుకు నడవాలని వారు తెలిపారు. ఈసందర్భంగా వారు పేదలకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలోనేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, పాలేరు నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, నెల్లూరి భద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు, మాజీ సర్పంచి మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, దోసపాటి శేఖర్, కుక్కల హనుమంతరావు, రేగురి హనుమంతరావు, లక్కం ఏడుకొండలు, మైస శంకర్, లక్కం ఏడుకొండలు, నేలకొండపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగురి వాసవి, గల్లా జగన్మోహన్ రావు, మార్కెట్ డైరెక్టర్ సూర్య పెల్లి రవి, నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవెల్లి నాగరాజు, నేలకొండపల్లి ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేరావత్ రాధాకృష్ణ, నేలకొండపల్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనావత్ సంతోష్, నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారుతి కోటి, మాజీ ఎంపీటీసీ చిలకల సీతారామమ్మ, నాగిరెడ్డి, కుక్కల ఆదం, మోర మల్లయ్య, కోడి రెక్కల వినోదు, రాయపూడి నారాయణరావు, సుభాన్, బోయినపల్లి శీను, సోడిపొంగు వెంకన్న, కొండబాల రాంబాబు, తోట వాసు, మదర్ సాహెబ్, సోమన బోయిన సాయి నవీన్, గోరింట్ల చంటి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ చిట్టింశెట్టి వెంకటేష్ , కైలాసపు వెంకటేశ్వర్లు, కడియాల నరేష్, పొన్నగని రాంభాస్కర్, కైలాసపు గోపి, రాచకొండ అయ్యప్ప, షేక్ సోందు, సీతారాం సింగ్, రాయపూడి రోహిత్, కర్ణాకర్, లాల్ సాబ్, మన్నె నరేష్, చింతల లక్ష్మీనారాయణ, సతీష్, బాలెబోయిన గోపి, ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**పాలేరు, జూలై 08 ( నిజం చెపుతాం న్యూస్ )**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రం లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి తో పాటు,నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, పీజు రీయింబర్స్ మెంట్, రైతులకు రుణమాఫీ లాంటి కార్యక్రమాలు అమలు చేసిన గొప్పనాయకుడన్నారు ఆయన మరణించిన తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తున్న ఆయన అడుగు జాడల్లో ముందుకు నడవాలని వారు తెలిపారు. ఈసందర్భంగా వారు పేదలకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలోనేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, పాలేరు నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, నెల్లూరి భద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు, మాజీ సర్పంచి మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, దోసపాటి శేఖర్, కుక్కల హనుమంతరావు, రేగురి హనుమంతరావు, లక్కం ఏడుకొండలు, మైస శంకర్, లక్కం ఏడుకొండలు, నేలకొండపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగురి వాసవి, గల్లా జగన్మోహన్ రావు, మార్కెట్ డైరెక్టర్ సూర్య పెల్లి రవి, నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవెల్లి నాగరాజు, నేలకొండపల్లి ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేరావత్ రాధాకృష్ణ, నేలకొండపల్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనావత్ సంతోష్, నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారుతి కోటి, మాజీ ఎంపీటీసీ చిలకల సీతారామమ్మ, నాగిరెడ్డి, కుక్కల ఆదం, మోర మల్లయ్య, కోడి రెక్కల వినోదు, రాయపూడి నారాయణరావు, సుభాన్, బోయినపల్లి శీను, సోడిపొంగు వెంకన్న, కొండబాల రాంబాబు, తోట వాసు, మదర్ సాహెబ్, సోమన బోయిన సాయి నవీన్, గోరింట్ల చంటి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ చిట్టింశెట్టి వెంకటేష్ , కైలాసపు వెంకటేశ్వర్లు, కడియాల నరేష్, పొన్నగని రాంభాస్కర్, కైలాసపు గోపి, రాచకొండ అయ్యప్ప, షేక్ సోందు, సీతారాం సింగ్, రాయపూడి రోహిత్, కర్ణాకర్, లాల్ సాబ్, మన్నె నరేష్, చింతల లక్ష్మీనారాయణ, సతీష్, బాలెబోయిన గోపి, ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెసర కంది పంటను రైతులతో కలిసి క్షేత్ర సందర్శన





**- మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జులై 8 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మండల పరిధిలోని గుట్టమల్లారం నందు యూఎస్ఈ వి (నాణ్యమైన విత్తనాలు ప్రతి గ్రామానికి పథకం) ద్వారా మరియు జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా రాయితీపై పంపిణీ చేసిన పెసర మరియు కంది పంటలను మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు స్థానిక రైతులతో కలిసి క్షేత్ర సందర్శన చేశారు.పెసర పంట మరియు కంది పంటలను పరిశీలించి చేనులో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని.ప్రస్తుతం పంట చాలా ఆరోగ్యంగా ఉందని,లద్దె పురుగులు లేదా ఆకు తినే పురుగులు కనిపించినచో వేప నూనె ను పిచికారి చేయాలనీ,అవసరం ఐతేనే రసాయనిక పురుగు మందులు వాడాలని ఈ పంట ద్వారా వచ్చిన విత్తనాలను తదుపరి సీజన్ పంటలకు విత్తనాలుగా వాడుకోవచ్చునని మిగతా రైతులకు కూడా నాణ్యమైన విత్తనాలు తక్కువధరలకే అందించవచ్చు అనీ తెలిపారు.ప్రభుత్వం రైతులు సొంతంగా విత్తనాలు తయారు చేసుకోవాలనే ఈ నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సి ఆర్ పి కొండ్రు మల్లేశు, గ్రామ రైతులు కుర్సాం భవాని, కురశాం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమంలో బ్లడ్ డొనేట్ చేసిన మాజీ డిప్యూటీస్పీకర్ కోన రఘుపతి



బాపట్ల ( నిజం చెపుతాం ) రాష్ట్ర శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆధ్వర్యంలో,,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా,బాపట్ల నియోజకవర్గం లోని వైయస్సార్ విగ్రహాల వద్ద నివాళులు అర్పించే కార్యక్రమం మరియు యువత బైక్ ర్యాలీ ,కేక్ కటింగ్ కార్యక్రమాలతో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే బ్లడ్ డొనేట్ కార్యక్రమం లో బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోనా రఘుపతి పాల్గొని తాను కూడా రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు మరియు మండల అధ్యక్షులు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# క్రమశిక్షణతో కూడిన విద్యను పెంపొందించుకోవాలి






**- వి.రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 08 (నిజం చెప్పుతాం)క్రమశిక్షణతో కూడిన విద్యను పెంపొందించుకోవాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు మంగళవారం వనపర్తి జిల్లాలోని చింతకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నాల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం 2024 లో భాగంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. విద్యార్థులు ఎటువంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలను చేసి బంగారు భవిష్యత్తును కోల్పోవద్దు అని సూచించారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా పోక్సో యాక్ట్, బాల్యవివాహాల చట్టం, మోటార్ వెహికల్ యాక్ట్, బాల కార్మికుల చట్టం, సైబర్ క్రైమ్స్, గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో పానల్ లాయర్ కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు షేక్యా నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకై అందరం కృషి చేద్దాం



**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 08 (నిజం చెపుతాం)అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.ఆయన జయంతి సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి నిరుపేదలకు ఉపయోగపరమైన ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలను ఆదుకున్నారని ఆయన అన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు, ఆయా మండలాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎర్వ సాయి యాదవ్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 08 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా వనపర్తి మండల పరిధిలోని అప్పయిపల్లి కీర్యతాండకు చెందిన లావుడియా శ్యామల మృతి చెందిన తాండ వాసుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఏర్వ సాయి యాదవ్ మంగళవారం రోజున ఇంటికి చేరుకొని మృతి దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం కల్పించి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది మరియు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఎర్వ సాయి యాదవ్ తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆగని శ్రీనివాసుని లీలలు...

- -ఒకే సొసైటీ పై 5 ఇసుక రాంపులు మంజూరు.
- - నీటిపారుదల శాఖ కనుసైగల్లో ఈ వ్యవహారం..
- - లారీ లోడింగ్ 5 వేలు వసూళ్లు
- - గోదావరి ఘోషిస్తున్న.. ఆగని ఇసుక దందాలు..
- -విజిలెన్స్ అధికారులు విచారణ సేపడితే... వెలుగులోకి చీకటి కోణాలు..



జూలై 08,చర్ల(నిజం చెపుతాం)శ్రీకరుడి మాటున శ్రీనివాసుడి లీలలు యథేచ్ఛగా సాగుతున్నాయి.అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే అండదండలతోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.గత మూడు సంవత్సరాలుగా శ్రీనివాసుడి ఇసుక అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఒకే పంచాయతీలో 5 ర్యాంపుల నిర్వహిణ చేపట్టాడు అంటే అర్థం చేసుకోవచ్చు శ్రీనివాసుడి లీలలు ఏ విధంగా ఉన్నాయో అక్రమాల్లో ఆరితేరిన శ్రీనివాసుడు నిబంధనలకు విరుద్ధంగా ఒకే పంచాయతీలో 5 ర్యాంపుల నిర్వహిణ చేపట్టాడు అనే ఆరోపణలు లేకపోలేదు.ఇక వీరి లీలలు చూసి ప్రజలు సైతం విస్తుపోతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.అసలు ఒకే పంచాయతీలో 5 ర్యాంపుల నిర్వహిణ అనేది సొసైటీ చట్టానికి కానీ ప్రభుత్వ నిబంధనలకు వీరుద్దమనే ఆరోపణలు ఉన్నాయి.మరి నిబంధనలను అతిక్రమించి ఇతగాడు అనుమతులు ఎలా తెచ్చుకున్నాడు అనే ప్రశ్నలు లేకపోలేదు.ఈ విషయాలు పక్కనపెడితే ఏజెన్సీ చట్టాలైన పెసా వంటి వాటిని సైతం అతిక్రమించారు.అమాయక ఆదివాసీలను అడ్డుపెట్టుకుని ఏజెన్సీ చట్టాలను అతిక్రమించినట్లు తెలుస్తోంది..

## శ్రీనివాసుడి అక్రమార్జనలో ఇరిగేషన్ శాఖ పెద్దన్న పాత్ర?

శ్రీనివాసుడి అక్రమార్జనలో నీటిపారుదల (ఇరిగేషన్) శాఖకాది పెద్దన్న పాత్ర అనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పుకు విరుద్ధంగా ఇరిగేషన్ శాఖ అధికారులు వ్యవహరించారు.అన్నీటికి అనుమతులు ఇచ్చిన ఇరిగేషన్ అధికారులు ప్రస్తుతం అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవనే చెప్పాలి.నిభందనలు ప్రకారం ఇరిగేషన్ శాఖ అధికారుల నియమాలకు లోబడి ఇసుక తవ్వకాలు చెపట్టాల్సి ఉంటుంది.. కానీ అక్కడ జరిగే వ్యవహారానికి ఇరిగేషన్ నిబంధనలకు ఎక్కడ పొంతన లేదనేది బలమైన ఆరోపణ! నిబంధనలకు అతిక్రమించిన శ్రీనివాసుడు భూగర్భ జలాలను చీల్చి చెండాడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి...ఇక ఈ వ్యవహారం పక్కనబెడితే లారీ లోడింగ్ కి ఐదు వేలు బహాటంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం...గోదావరి తల్లి ఘోషిస్తున్న రే జింగ్ కాంట్రాక్టర్లు హద్దు అదుపు లేకుండా రెవిన్యూ అధికారులు పెట్టిన సరి హద్దులను దాటవేసి తమ దందాలను సాగిస్తున్నారు..





**విజిలెన్స్ అధికారులు స్పందించి విచారణ చేపడితే అనేక విషయాలు వెలుగులోకి**

శ్రీనివాసుడు చర్ల మండలంలో పాల్పడిన అక్రమాలపై విజిలెన్స్ అధికారులు స్పందించి విచారణ చేపడితే అనేక విషయాలు వెలుగులోకి వెలుగు వచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైవిజిలెన్స్ అధికారులు స్పందించి విచారణ జరిపించాలని కోరుతున్నారు...

# గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటుకు చర్యలు..

- - వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు
- - బుద్ధారం ఎడమ కాలువ, కూడి కాలువ, జాగిర్ధర్ కాలువ నుంచి వచ్చే నీరు ఆయకట్టుకు సరిపోడం లేదు
- - ఏదుల నుంచి కే ఎల్ ఐ కి లింకు కెనాల్ ఏర్పాటు
- - జంగమయ్యపల్లి ఈదుల చెరువుకు అనుసంధానం
- - 78 కోట్ల రూపాయలతో బుద్ధారం స్టేజ్ టు రిజర్వాయర్ ఏర్పాటు
- - గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం
- - డీ 8, డీ 5 వెడల్పు పెంచేందుకు ఆదేశాలు
- - మోటార్లను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, రాజేష్ రెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డిలు
- - వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 08 (నిజం చెపుతాం) మంగళవారం ఎల్లూరు పంప్ హౌస్ వద్ద ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల మోటార్లను రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గార్లు మోటార్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ...పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల వలన వనపర్తి నియోజకవర్గం లోని ఏ ఒక్క సాగునీరు అందడం లేదని ఏదుల రిజర్వాయర్కు సంబంధించి లింకు కెనాల్లు నేటి వరకు పూర్తి కాలేదన్నారు.గత బీ ఆర్ ఎస్ నాయకులు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల 90 శాతం పూర్తయిందని 10% పూర్తిచేస్తే సాగునీరు అందించవచ్చునని అబద్దాలను ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు.ఏదుల రిజర్వాయర్ నుంచి వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కే ఎల్ ఐ కెనాల్ కు లింకు కాలువలను ఏర్పాటు చేస్తే సాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.త్వరలోనే నియోజకవర్గ పరిధిలోని 78 కోట్ల రూపాయలతో బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్,గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణాలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అదేవిధంగా డి 8, డీ 5 కాలువలను వెడల్పు చేసేందుకు నివేదికలు తయారు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రబ్బర్ చెప్పులు వేసుకున్న హరీష్ రావుకు... వేలకోట్లు ఎలా వచ్చాయి

**- దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 08 (నిజం చెపుతాం)దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్..మాట్లాడుతూప్రతిపక్ష పార్టీ, ప్రతిపక్ష నాయకుల అవినీతి విధానాలను ఖండిస్తూ, వారి వైఫల్యాలను ఎండగడుతూ పలు సందర్భాల్లో ప్రెస్ మీట్లు పెట్టడం జరిగింది.నిన్న పాలమూరుకు నీళ్లు ఇచ్చామని హరీష్ రావు పచ్చి అబద్దాలు మాట్లాడుతుంటే, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడిగా ప్రజలకు గణాంకాలతో సహా వాస్తవాలకు తెలియజేస్తూ మాట్లాడడం జరిగింది.వాస్తవాలు మాట్లాడితే భూజాలు తడుముకుని, హాలా వెంకటేశ్వర్ రెడ్డి నిన్న ప్రెస్ మీట్ లో కల్లు తాగిన కోతిలా మాట్లాడారు.ఆల వెంకటేశ్వర్ రెడ్డి- హరీష్ రావు లు పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కాంట్రాక్ట్ వర్క్ లలో వ్యాపార భాగస్వాములు. హరీష్ రావు ఏడుసార్లు గెలిచినంత మాత్రాన, పాడింది పాటగా అబద్ధాలు మాట్లాడుతుంటే చూస్తూ కూర్చోము.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004 నుంచి 2014 వరకు ఏపీ అక్రమంగా 770 టీఎంసీలు కృష్ణా జలాలు తీసుకపోగా, 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలనలో ఏపీ ప్రభుత్వం ఏకంగా 1,225 టీఎంసీల నీళ్లు అక్రమంగా తీసుకుపోయినట్లు ఆధారాలతో సహా మాట్లాడితే, దానికి సమాధానం చెప్పకుండా ఎదురు దాడి చేస్తే భయపడే వారు ఎవ్వరు లేరు.మీరు చేసింది ఒక తప్పు కాదు, 100 తప్పులు, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్కో బిఆర్ఎస్ ఎమ్మెల్యే వందల ఎకరాలు, వేలకోట్లు దోచుకున్నారుబిఆర్ఎస్ దోపిడీని ప్రశ్నిస్తే, హీనాతి హీనంగా, ప్రెస్ మీట్ కు తాగొచ్చినోడిలా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడిండు.బిడ్డ అలా వెంకటేశ్వర్ రెడ్డి 2014 ముందు నీ ఆస్తులన్నీ.. ఇప్పుడు నీ ఆస్తులు ఎన్ని..? నీకు జూబ్లీహిల్స్ బంగ్లా... హైవే వెంబడి వేల ఎకరాల భూములు నీకు ఎక్కడి నుండి వచ్చినాయి.బిడ్డ వేంకటేశ్వర్ రెడ్డి ఖబడ్దార్, నీ అవినీతి చిట్టా అంతా నా దగ్గర ఉంది, ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు... నిస్వార్థంగా ప్రజలకు సేవచేస్తున్న మాపై అడ్డగోలుగా మాట్లాడితే తాటా తీస్తాం.తెలంగాణ ఉద్యమ ముసుగులో రెండుసార్లు గఫ్లాత్ లో ఎమ్మెల్యేగా గెలిచింది నువ్వు, ప్రజల సమస్యలపై పోరాటం చేసి, మిమ్మల్ని సవాల్ చేసి, ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచా.ఒక్క ఓటుతో గెలిచిన గెలుపు..గెలుపే, మీ చిన్న దొర కేటీఆర్ 2009 లో మొదటిసారి ఎమ్మెల్యేగా 171 ఒక్క ఓట్లతో గెలిచాడు.

# కేటీఆర్కు సీఎంతో పోలికా?...





## - అభివృద్ధిపై చర్చకు రా అంటూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సవాల్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 08 (నిజం చెపుతాంరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 18 నెలల కాలంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 60వేల ఉద్యోగాలిచ్చాం.లక్ష ప్రైవేటు ఉద్యోగాలిచ్చాం. ప్రెస్లో మాట్లాడే కేటీఆర్ ఎల్బీ స్టేడియానికి వస్తే 60వేల ఉద్యోగులను లెక్కపెట్టి చూపిస్తామంటే అక్కడకు రాడు, అసెంబ్లీకి రమ్మంటే అక్కడకూ రాడంట. కొడంగల్ వస్త, గజ్వేల్కొస్త, సిరిసిల్లకొస్త అంటూ బీరాలు పోతున్నారంటూ వనపర్తి శాసనసభ్యులు తూడిమేగా రెడ్డి విమర్శించారు.మంగళవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు.11295500 కోట్ల రూపాయల విలువగల 517 సీఎంఆర్ఎఫ్ చెక్కులను,20423664 కోట్ల రూపాయల విలువ గల 204 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేటీఆర్ ఏమి పుడంగి కాదు ఆయన సిరిసిల్ల ఎమ్మెల్యే, నేను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని. వనపర్తి నుంచి సవాల్ చేస్తున్నాం.మాతో చర్చకు రా. 60వేల పుస్తకాలు చదివిన మీ అబ్బను తీసుకుని అసెంబ్లీకి రా. అక్కడ చర్చిద్దాం.మీకు సీఎం రేవంత్ రెడ్డికి పోలికా? ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి.అదేవిధంగా గడచిన 18 నెలల్లో కాలంలో వనపర్తిలో రూ.10.33కోట్ల విలువ చేసే 4776 సీఎంఆర్ఎఫ్ చెక్కులిచ్చాం..10 విడతలుగా రూ.39కోట్ల విలువ చేసే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద 3863 చెక్కులిచ్చాం.అనారోగ్యంతో బాధపడుతూ పెద్దమొత్తంలో ఖర్చు భరించలేని పేదలు 230 మందికి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందేందుకు రూ. 4కోట్ల విలువ గల ఎల్ఓసీలు ఇచ్చాం.ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి మన జిల్లాతో ఉన్న అనుబంధం కారణంగా ఇవన్నీ చేసుకుంటున్నాం.ఇంకా అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు.ఈ మధ్యకాలంలో జనం వాతవెడితే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోయి ఇంట్ల పడుకున్న వారు ఏదేదో మాట్లాడుతున్నారు.రేపు జరగబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్, సర్పంచు ఎన్నికల్లో బీఆర్ఎస్కు అభ్యర్థులు దొరకడం కష్టమే.తాము అన్ని ఎన్నికలలో ఓడిపోనున్నామనే ఫ్రస్టేషన్తోనే ఫోన్ట్యాపింగ్, అన్ని కుంభకోణాల కేసుల్లో ఇరుక్కున కేటీఆర్, వాళ్ల నాయన, బావ హరీశ్రావుల బట్టకాల్సి కాంగ్రెస్ నాయకుల మీద మీద వేస్తుత్రు.వనపర్తిలో కొందరు మిగిలి ఉన్న వారు అది చేయలే, ఇది చేయలే అంటున్నారు.పదేళ్లలో ఒక్క రేషనుకార్డయినా ఇచ్చిర్రా. పుట్టిన, పెళ్లిఅయిన వారి పేర్లను రేషనుకార్డుల్లో చేర్చారా?పదేళ్ల కాలంలో ఒక్క ఇల్లు ఇవ్వలేదు.అప్పుడిచ్చిన ఇందిరమ్మ ఇళ్లే నేటికీ ఉన్నాయి. .బంజారా హిల్స్, జుబ్లీ హిల్స్లో ఉంటే ధనికులు తినే సన్నబియ్యం రేషనుషాపుల ద్వారా ఇస్తున్నాం.ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలకు కట్టుబటి ఉంది.అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే ఒక్కొక్కటిగా హామీలను నెరవేస్తూ వస్తున్నాం.ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఉచిత కరెంటు, రాయితీపైన పనిముట్లు, రేషన్ బియ్యం,రేషన్ కార్డుల పంపిణీ మహిళలకు ఉచిత బస్సు,విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ విద్య, వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీల పెంపు, లాంటి అనేక పథకాలు నేడు నిరుపేదలకు అందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చందాపూర్ రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 08 (నిజం చెపుతాం) మంగళవారం భూమి పూజ చేశారు.ఎం ఆర్ ఆర్ నిధుల నుంచి 5 కోట్ల 75 లక్షల రూపాయలతో వ్యయం తో చేపట్టనున్న ఈ రోడ్డు నిర్మాణం పనులను నాణ్యవంతంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపడతామని, వనపర్తి పెబ్బేరు మున్సిపాలిటి లో సైతం రవాణా సౌకర్యార్థం రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



## - టి.ఏ.పీ.ఆర్.పీ. ఏ మద్దతు ప్రకటన

ఆలేరు జూలై 8 (నిజం చెపుతాం)నేడు దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టి.ఏ.పీ.ఆర్.పీ.ఏ జిల్లా కమిటీలు ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.ఈ సందర్భంగా టి.ఏ.పీ.ఆర్.పీ.ఏ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కడారు రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు ఒక ప్రకటనలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వలన ఉద్యోగులు,కార్మికులు తీరని నష్టాన్ని అనుభవిస్తున్నారు.కార్మిక హక్కులను కాపాడేందుకు,ప్రజల ప్రయోజనాల కోసం జరిగే ఈ సమ్మెను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి,కార్మికులపై విధించిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి,ఈ.పీ.ఎస్ మరియు ఇతర విభాగాల్లో రిటైర్డ్ ఉద్యోగులకు కనీస పెన్షన్ ₹13,000 ఇవ్వాలి,యూనిఫైడ్ పెన్షన్ స్కీం ను రద్దు చేయాలి,నిత్యావసర వస్తువులపై విధించిన జీఎస్టీను తొలగించాలి,ప్రజల కోసం ఉచిత విద్య, వైద్యం, త్రాగునీరు ప్రభుత్వం అందించాలనే డిమాండ్లు చేశారు.టి.ఏ.పీ.ఆర్.పీ.ఏ నేతలు ఉద్యోగులు,పెన్షనర్లు,కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలనీ,జూలై 9 సమ్మెను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వైయస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల జులై 8 (నిజం చెపుతాం)వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా %-% ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జడ్చర్లలో మాజీ ముఖ్యమంత్రి, జనహృదయ నాయకుడు డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ప్రజాప్రయోజన పథకాలు కోట్లాది మందికి మేలు చేశాయనీ, ప్రతి నాయకుడు వైయస్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్

జడ్చర్ల జులై 8 (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్లి ,వారి 08 వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ లో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిపొందిన పర్వీన్ బేగం , ఓపెన్ ప్లాట్ లో నూతన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం భూమి పూజ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నందకిషోర్, నాయకులు కృష్ణా రావు, అజ్జు,తదితరులు పాల్గొన్నారు.



# మెడిసిన్ చదువుతున్న విద్యార్థిని సాయి సుదీక్ష కు,42వ నెల చెక్కును అందజేసిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు.. మడిపెల్లి మల్లేష్

రామగుండం జూలై 8,(నిజం న్యూస్) రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ గాంధీనగర్ కు చెందిన గద్దల అనిల్ కుమార్ కుమార్తె సాయి సుదీక్షకు 41 నెలల నుండి ప్రతినెల మొదటి వారంలో..2,000 రూ.ప్యాకెట్ మనీ అందజేస్తున్న విషయం తెలిసిందే..అందులో బాగంగా మంగళవారం రోజున సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ గోదావరిఖని గాంధీ నగర్ లోని,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..సాయి సుదీక్ష తండ్రి గద్దల అనిల్ కుమార్ కు 2,000 రూ.ల చెక్కును అందజేశారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ...గత 41 నెలల నుండి సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో సాయి సుదీక్ష కు ప్రతినెల మొదటి వారంలో 2,000 రూ. అందజేయడం జరుగుతున్నదని,ప్రతి నెల ఒక ఉద్యమం లాగా ఇచ్చిన మాట తప్పకుండా, హైద్రాబాద్ లో ఎంబిబిఎస్ చదువుతున్న సాయి సుదీక్ష కు ప్యాకెట్ మని అంద జేస్తున్నామని మల్లేష్ అన్నారు.రామగుండం నియోజక వర్గంలోని ప్రజలకు సేవా కార్యక్రమాలు చెయ్యడం నా పూర్వ జన్మ సుకృతంమని,ఈ



కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని నేను స్థాపించిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ను ఎంతగానో ప్రోత్సహిస్తు నన్ను ముందుకు నడిపిస్తున్న ఫౌండేషన్ సభ్యులందరికీ పేరుపేరునా,విద్యార్థిని సాయి సుదీక్ష తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని సేవాస్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు.

# కార్మికులను బానిసలు గా మార్చడానికే నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశ పెట్టిన కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం





రామగుండం జూలై 8,( నిజం చెపుతాం) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కార్మికులను బానిసలు గా మార్చడానికే నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశ పెట్టిందని,నియంత మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకే జూలై 9 న దేశ వ్యాప్త సమ్మె కు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయని,సింగరేణి లో సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కార్మికులకు పిలుపు నిచ్చారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని,జిడికె 2ఏ ఇంక్లైన్ మరియు ఏరియా వర్క్ షాప్ లలో వేర్వేరుగా జరిగిన గేట్ మీటింగ్ లలో ఆయన జేఏసీ సంఘాల నాయకులు కచ్చకాయల సదానందం,తుమ్మల రాజిరెడ్డి,మిర్యాల రాజిరెడ్డి,కట్ట విశ్వనాథం లతో కలిసి ఆయన మాట్లాడుతూ...కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం బ్రిటిష్ ప్రభుత్వం నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన లేబర్ కోడ్స్ వల్ల జరిగే నష్టాలు కార్మికులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశంలోని కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులకు బానిసలుగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు.ఈ నేపథ్యంలోనే 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లు గా సవరించి అమలుపరిచే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కార్మికులందరికి కార్మిక చట్టాలపై అవగాహన కల్పించి,చట్టాల పరిరక్షణ కోసం ఉద్యమాలకు సిద్ధం చేయడమే లక్ష్యం అని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. జూలై 9 న,జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఇంకా ఈ సమావేశంలో..జెఎసి సంఘాల నాయకులు మడ్డి ఎల్లా గౌడ్,కవ్వంపల్లి స్వామి,ఆరెల్లి పోషం, కారంపూరి వెంకన్న,దొంత సాయన్న,బి.శ్రీరాములు, సి.హెచ్.చంద్రమోహన్, ఎల్.రాజకిషోర్, రఘుపతి,రాజేందర్, మెండె శ్రీనివాస్,వడ్డెపెల్లి శంకర్,నూనె కొమరయ్య,పర్లపెల్లి రవి,డి.లచ్చన్న, బి.రాంచందర్, సి.హెచ్.ఐలయ్యతో పాటు, జేఏసీ సంఘాల కార్యకర్తలు,కార్మికులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సంపేట సోషల్ వెల్ఫేర్ బాయ్స్ పాఠశాల లో యం పి డి ఓ ఆధ్వర్యంలో స్ఫూర్తి కార్యక్రమం.






నర్సంపేట మండలం జులై 08 (నిజం చెపుతాం న్యూస్ ):ఈ రోజు యం పి డి ఓ శ్రీనివాస్ రావు నర్సంపేట, స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా సోషల్ వెల్ఫేర్ బాయ్స్ పాఠశాలకు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల, హాస్టల్, డైనింగ్ హాల్ పరిశుభ్రతను పరిశీలించారు. వంట ప్రక్రియ, వంటకు ఉపయోగించే పదార్థాలను పరిశీలించారు మరియు విద్యార్థులు, ఉపాధ్యాయులను వివరంగా ప్రశ్నించారు.ఆయన విద్యార్థులకు లక్ష్యాల గురించి, సమయపు విలువ గురించి మాట్లాడారు. విద్యార్థులు ప్రతి ఉదయం త్వరగా లేచి మైదాన కార్యకలాపాలలో పాల్గొనాలని, వ్యాయామం చేయాలని, సమయాన్ని వృధా చేయకూడదని సూచించారు.ఆహారపు అలవాట్ల గురించి వివరించి, తినేటప్పుడు బాగా నమిలి తినాలని చెప్పారు. పరిశుభ్రతపై, మరుగుదొడ్ల వినియోగంపై మరియు తగినన్ని నీరు తాగాలని ఆయన పేర్కొన్నారు. మలమూత్రాలను ఎక్కువసేపు ఆపకూడదని హితవు చెప్పారు.విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పాల్సిన సూచనలను కూడా ఆయన తెలియజేశారు ు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి, పొగత్రాగడం మరియు మద్యం సేవించడం వంటి చెడు అలవాట్లను నివారించాలి.అన్ని విద్యార్థులలో మంచి ప్రవర్తన ఉండాలి, ఒకరితో ఒకరు స్నేహపూర్వకంగా ఉండాలి అని సలహా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో భాగంగా సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ చలపతి, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, సమ్ము, రవీందర్ రావు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జిల్లాలో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం, 2007 ను పకడ్బందీగాఅమలు

**- రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) ఎన్. వెంకటేశ్.**



ఏటూరునాగారం(ములుగు) జులై8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లాలో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, 2007 న ు పకడ్బందీగాఅమలుచేస్తున్నామని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) ఎన్. వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తల్లిదండ్రులు, వృద్ధుల హక్కులు, వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు డివిజన్ లోని తాహసీల్దార్లు, న్యాయ బృందాలతో సమన్వయం చేసుకుంటూ గత 6 నెలల్లో 28 ఫిర్యాదులను స్వీకరించి 24 ఫిర్యాదులకి ఉత్తర్వులు జారీ చేయగా మిగతా 4 విచారణ దశలో ఉన్నాయనిహొ ఆయన తెలిపారు.పరిష్కరించిన ఫిర్యాదులలో 2 కేసులలో వారసుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయబడిన భూములను తిరిగి వారి తల్లితండ్రులు పేరు మీద బదిలీ చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.వృద్ధుల పట్ల నిర్లక్ష్యం చేసిన వారసులకు నెలలవారీ పోషణ ఖర్చుగా రూ.3000/- నుంచి రూ.10,000/- వరకు సంబంధిత తల్లిదండ్రులు/ వృద్ధుల ఖాతాలో జమ చేయాలన్న ఆదేశాలు జారీతో అనేక కేసులువిజయవంతంగా పరిష్కారమై, వృద్ధుల పోషణ మరియు రక్షణ సుస్థిరంగా అమలయ్యాయి. వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన లేదావేధింపులకుపాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ స్పష్టం చేశారు.పోషణ ఖర్చులు చెల్లించని వారసులపై తల్లిదండ్రులు పోషణ, వృద్ధుల సంక్షేమ చట్టం, 2007 ప్రకారం ఒక నెల జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు.ఈ సందర్భంలో తహశీల్దార్లకు వ్యక్తిగతంగా ఇటువంటి కేసులను పర్యవేక్షిస్తూ చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలందరూ వృద్ధులను గౌరవించి, వారి సంక్షేమం కోసం సహకరించాలని ఆర్డీఓ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన లేదా వేధింపులకు పాల్పడ్డవారిపై ఫిర్యాదులు ఇవ్వాలనుకున్న వృద్ధులు తాహసీల్దార్ లేదా ఆర్డీఓ కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చని ఆర్డీఓ పేర్కొన్నారు.

# ఇసుక క్వారీ కాంట్రాక్టర్లతో సమీక్షించిన ఏఎస్పీ.



ఏటూరునాగారం(ములుగు) జులై8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏ ఎ స్ ప్ ఆఫీస్ ఏటూరునాగారం నందు టిఎస్ఎండిసి ఏటూర్ నాగారం మల్లురూ ఇసుక క్వారీ కాంట్రాక్టర్ మరియు పోలీస్ సిబ్బంది తో ఏఎస్పీ శివ%శీ% ఉపాధ్యాయ మీటింగ్ తీసుకోవడం జరిగింది. దీంట్లో భాగంగా ..1)లారీలను పార్కింగ్ కోసం సరైన ప్లేస్ చూసుకోవాలని 2)నిబంధన సరిగా అమలు చేయాలని,3)పరిమితికి మించి లారీలను ఆన్లైన్లో పెట్టరాదని 4) సరైన పార్కింగ్ లేకుండా రోడ్డుపై వాహనాలు నిలిపిన వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిఏఎస్పీ ఏటూర్ నాగారం మరియు కాంట్రాక్టర్కు సూచించడం జరిగింది.

# కాంగ్రెస్ హటావో.. బంజారా బచావో.

**-సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్.**



బయ్యారం:జులై.08.(నిజం చెపుతాం)కాంగ్రెస్‌ను గద్దె దించితేనే బంజారాల బతుకులు మారతాయని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్ అన్నారు.మంత్రివర్గంలో లంబాడాలకు స్థానం కల్పించకపోవడంపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ వంగ ళ వా ం కాంగ్రెస్,రేవంత్ హటావో.. బంజారా బచావో అనే నినాదాన్ని ఇచ్చి మాట్లాడారు.బంజారా ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలకు ఏ మాత్రం పౌరుషం ఉన్నా వెంటనే తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు.లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా సామాజిక న్యాయం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లంబాడాలను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని,తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఏకపక్షంగా బంజారాలు కాంగ్రెస్ పార్టీ కీ ఓట్లు వేస్తే ఈ ప్రభుత్వం బంజారాలకు అన్యాయం చేసిన విషయాన్ని సంజీవ్ నాయక్ గుర్తు చేశారు.గోర్ బోలి ని ఐదోవ 5 షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సంజీవ్ నాయక్ మాట్లాడుతూ లగచర్ల,పోడుకు తోడు పాద యాత్ర, సంత్ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 ప్రభుత్వ అధికార జయంతి, తండాల పంచాయితీ సేవాలాల్ సేన సంఘ గొప్ప విజయాలన్నారు.60 నియోజకవర్గాలలో ఓట్ల ద్వారా గెలుపు ఓటములు ప్రభావితం చేయగల బంజారాలకు కనీసం ఒక్క మంత్రి పదవి కూడా కపోవడం దారుణం అన్నారు.జీఓ నెంబర్ 3 స్థానంలో మారో జీఓ తెచ్చి గిరిజన ఉద్యోగస్తులకు,నిరుద్యోగులకు న్యాయం చేయాలనీ సంజీవ్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసి,కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా.. ఉద్యమాలు చేద్దాం

రామగుండం జులై 8, (నిజం న్యూస్) టీ శ్రీనివాస్. ఐ ఎఫ్ టీ యు జాతీయ ప్రధాన కార్యదర్శి మంగళవారం రోజున,గోదావరిఖని ప్రెస్ క్లబ్లో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..జరిగిన ప్రెస్మీట్లో ఐ ఎఫ్ టీ యు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ టీ శ్రీనివాస్,ఏ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు జీ రాములు లు మాట్లాడుతూ...కేంద్రంలో ప్రధానంగా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కొనసాగిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలు అదేవిధంగా కార్పొరేట్ అనుకూలమైనటువంటి విధానాలు వాటికి నిరసనగా జులై 9న సమ్మె జరగ బోతుందని,కార్మిక వర్గం 139 సంవత్సరాలు పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను పార్లమెంట్లో కరోనా సమయంలో నాలుగు లేబర్ కోడుల గా మార్చిందనీ ప్రధానంగా దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ చేస్తుందన్నారు.ఇవన్నీ కూడా కార్పొరేట్ సంస్థలు వాళ్ళ ప్రయోజనాల కోసం బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విదేశీ,స్వదేశీ పేరుతో ఈ దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని సహజ వనరులను పెట్టుబడిదారులకు అప్పజెప్పి కార్మికులకు రక్షణగా ఉన్నటువంటి చట్టాలు కూడా మార్చడం ద్వారా,కార్మికుల్ని కట్టుబాను సలుగా మార్చేటటువంటి ఒక ప్రయత్నం చేస్తుందన్నారు. అందుకే రేపు సమ్మె 4 లేబర్ కోడులు ప్రభుత్వం రద్దు చేసి,వాపస్ తీసుకోవాలని ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలని కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 రూ. ఇవ్వాలని,8 గంటల పని దినాన్ని పరిరక్షించాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలు అమ్మకాన్ని ఆపాలని,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్,స్కీం వర్కర్ల,క్రమబద్ధీకరణ చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత,పి ఎఫ్,ఈఎస్ఐ,పెన్షన్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, డిమాండ్ చేస్తూ రేపు సమ్మె జరగబోతుంది. ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాల్ని దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల జాతీయ కార్మిక సంఘాలు కలుపుకొని పోయే విధంగా లేవు కేవలం 10 సంఘాలు మాత్రమే ప్రభుత్వ గుర్తింపు సంఘాలుగా ఉండిస్తున్నటువంటి పరిస్థితి,ఈ ఒక్కరోజు ఉద్యమం తోటి ప్రభుత్వ విధానాలు మారవని 365 రోజులు మొత్తం రైతాంగం రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారన్నారు.ఆ రైతు ఉద్యమ స్ఫూర్తితో దేశంలోని కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని,జూలై 9 న జరిగే సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొనీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ ప్రెస్ మీట్ లో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఐ కృష్ణ,పోగుల శేఖర్, ఏడుకొండలు,ఈ నరేష్,మాతంగి రాయమల్లు,బి.అశోక్, ఐ రాజేశం,జీ మల్లేశం, రాజనర్సు,రాయపోచం, దామోదర్ రెడ్డి,ఎస్ ప్రసాద్,దుర్గం పోచయ్య, సారయ్య,రాజబాబు,ఎడ్ల రవికుమార్,సుందిళ్ల స్వామి,ధర్మేందర్,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ విస్తరణ లక్ష్యాలను పూర్తి చేయాలి...

**- రైతులకు ఆయిల్ పామ్ సాగు, లాభాలపై అవగాహన కల్పించాలి.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





ఏటూరునాగారం(ములుగు) జులై8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఆయిల్ పామ్ విస్తరణ లక్ష్యాలను పూర్తి చేయాలని, రైతులకు ఆయిల్ పామ్ సాగు, లాభాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారుమంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణము, ప్రాసెసింగ్ ఇండస్ట్రీ (ఫ్యాక్టరీ) నిర్మాణము పై సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో ఆయిల్ పామ్ పంట సాగు పై, ఆయిల్ ఫామ్ కంపెనీ ఫ్యాక్టరీ నిర్మాణం కోసంఅవసరమైనడాక్యుమెంట్స్, పర్మిషన్స్, మౌలిక వసతుల కల్పన, కావలసిన ఏర్పాట్ల పైహొ వివరంగా జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ హార్టికల్చర్ సహకార, సంఘాల బలోపేతం, రైతుల సౌకర్యార్థం అనేకపథకాలుప్రవేశపెడుతుందని తెలిపారు.పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అవగాహన సదస్సులు, ప్రచారం నిర్వహించాలని సూచించారు. పామ్ ఆయిల్ పంట సాగు ద్వారా రైతులకు అనేకలాభాలుచేకూరుతాయని, ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ, రాయితీల వివరాలను తెలియపరచాలన్నారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యమునకు మించి సాధించాలని, లబ్ధిదారుల ఎన్నిక, రైతుల నుండి దరఖాస్తులను, రైతు వాటా సేకరణ, ప్లాంటేషన్ పూర్తి, మొదలగు పనులను, ఆయిల్ ఫామ్ కంపెనీ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన ఆయిల్ ఫామ్ విస్తీర్ణం లక్ష్య%శీ% 3000 ఎకరాలుహొ సాధించడానికి వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు కలిసి ఒక నిర్దిష్ట ప్రణాళికలు తయారు చేసి ఈ మొదటి సీజన్ లోనే 75% లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రతి వారంలో బుధవారం, శనివారం గూగుల్ మీట్ ఏర్పాటు చేసి తద్వారా ప్రగతిని వివరించాలని, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారిని ఆదేశించారు.జిల్లాలో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయింపు, సంబంధించిన అనుమతులు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు త్వరగా చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సహకరించాలని సూచించారు.ఈ సమావేశంలోహొ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి హొడి. సంజీవరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా ఇండస్ట్రీస్ అధికారిసిద్ధార్థహొరెడ్డి, డి ఈ ఆర్ డబ్లు ఎస్ వెంకట సతీష్, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వరరావు, కే.ఎన్ బయోసైన్స్ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ వి.వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.హొ

# రైతులందరూ తప్పకుండ 1912 కి ఫోన్ చేసి తమ విద్యుత్ సమస్యను తెలపాలి

**- డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి. వెంకటేశ్వర్లు.**

ఏటూరునాగారం(ములుగు)జులై8 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రైతులు, వినియోగదారులు విద్యుత్ శాఖకు తెలపకుండా స్వయంగా కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, కాబట్టి 24/7 అందుబాటులో ఉండే విద్యుత్ శాఖ సిబ్బంది ని సంప్రదించి విద్యుత్ పనులు పూర్తి చేసు కోవాలనీ భూపాలపల్లి సర్కిల్ సిప్టీ ఆఫీసర్, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి. వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్నిచేపడుతున్నామనిబి , ఇందులో వంగిన పోల్ లను, లూజ్ లైన్ లను సరిచేస్తున్నామని, మధ్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని, తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పేసర్స్ పెడుతున్నామని తెలిపారు.ఇప్పటివరకు పొలంబాట కార్యక్రమం ద్వారా 351 వంగిన పోల్లు, లూజ్ లైన్లు -134. తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు-36, మార్చినామని తెలిపినారు. రైతులకు మరింత మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామనీ, వారి సమస్యల పరిష్కారద్యేయంగా పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. రైతులకు విద్యుత్ ప్రమాదల పట్ల అవగహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యుత్ పట్ల జాగ్రత్త గా ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కరెంటు మోటార్లను కానీ, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని తెలిపారు అలాగే దీనితో పాటుగా విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా మెరుగైన సరపరా అందించడానికి వ్యవసాయ పంపుసెట్లకు, కెపాసిటర్లు ఎంతగానోఉపయోగపడుతున్నాయని అన్నారు. కెపాసిటర్లు -పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగుతుందని, లో వోల్టేజి సమస్య ఉండదని అన్నారు.హొకెపాసిటర్లు అమర్చడం వలన రియాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫాక్టర్ మెరుగు పడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు.ఒకవేళ ట్రాన్స్ఫార్మర్లుహొ ఫెయిల్ అయితే వ్యవసాయదారులు వెంటనే 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనీ అన్నారు. ఆ పిర్యాదు సమాచారం వెంటనే వెబ్ అప్లికేషన్ ద్వారా సంబంధిత అధికారి మొబైల్ యాప్ కి వెళుతుంది. సదరు అధికారి ఆ ట్రాన్స్ఫార్మర్ ను చెక్ చేసి ఫెయిల్ అయ్యిందని నిర్ధారించుకొని వెంటనే పెయిల్ అయ్యిందని యాప్ లో నమోదుచేస్తే సంబందిత రోడ్ అధికారికి ఆ సమాచారం వెళ్తుంది. ఆ ఏర్వాత ఏఈహొ అధికారి వెంటనే మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ఆ అధికారికి ట్రాన్స్ఫార్మర్ ను సుకు వెళ్ళవలసిందిగా సమాచారం యాప్ లో నమోదు చేయడం తో ఆ సమాచారం వెళ్తుంది. ఆ ట్రాన్స్ఫార్మర్ ను ఫెయిల్ అయిన చోట ఏర్పాటు చేయడ తో ఫిర్యాదు చేసిన రైతుకు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మెసేజ్ వెళ్తుంది ఇలా త్వరిత గతిన ట్రాన్స్ఫార్మర్ లను మార్చడం వలన రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రక్రియలో ఒక వేళ 48 గంటలు దాటి ఆలస్యం జరుగుతుందని గుర్తిస్తే పై అధికారులు వెంటనే ఇస్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరిగేటట్లు చేస్తారని అన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

మహాదేవపూర్ (భూపాలపల్లి) జూలై 08 (నిజం చెపుతాం)మహాదేవపూర్ మండల కేంద్రంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అశోక్ మాట్లాడుతూ... పేద ప్రజల మన్ననలు పొందిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, పేద ప్రజల కోసం ఆరోగ్య శ్రీ పథకం, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, ఫ్యాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ బాన్సువాడ రాణి బాయి రామారావు,మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్,మాజీ పాక్స్ చైర్మన్ వామన్,అంబట్ పల్లి మాజీ సర్పంచ్ ఎరవెల్లి విలాస్ రావు, దేవస్థానం డైరెక్టర్ పద్మ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తడకల జగదీశ్,దాగం సంతోష్, రాఘవేంద్ర,కదర్ల నాగరాజు, చెక్రధర్,పోత రామకృష్ణ, చెంద్రశేఖర్ రెడ్డి,అయిత తిరుపతి రెడ్డి, శంకర్, బాపు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేష్ విరాట్ హెూటల్ బృందం ఆహ్వాన మేరకు హెూటల్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



జడ్చర్ల జూలై 8, (నిజం చెపుతాం) మండలం కేంద్రంలోని హైవే రోడ్డుకుఇటివలే ప్రారంభించిన విఘ్నేష్ విరాట్ టిఫిన్ సెంటర్ ను ఆ హెూటల్ బృందం కోరిక మేరకు విచ్చేసి హెూటల్ విఘ్నేష్ టిఫిన్ సెంటర్ యజమానానికి శుభాకాంక్షలు తెలిపి, పరిశుభ్రతను ప్రశంసించారు. విఘ్నేష్ నాణ్యమైన ఆహారం అందించాలన్న తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. సెంటర్ పరిశుభ్రత, ఆహార నాణ్యత, విఘ్నేష్ సేవా దృక్పథం ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెూటల్ యజమానులు రంగా భాను ప్రకాష్ లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చంద్యా నాయక్ నగర్ లో ఘనంగా సీత్లా భవాని పండుగ



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 08 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఎదురుగా చంద్యనాయక్ నగర్ లో సీత్లా భవాని పండుగ ఘనంగా నిర్వహించారు మంగళవారం ఉదయమే భవానికి అమ్మవార్లకు ప్రత్యేకమైన మందిరాన్ని ఏర్పాటు చేసి ఏడుగురు భవానీయులైన మేరమ్మ ,తుల్జా ,మంత్రాలు, కంకాళి ,హింగ్లా, ద్వలాగర్, శీతల భవాని,ల ప్రతిమను ఏర్పాటు చేసి డీజే చప్పుడ్లతో నృత్యాలతో కాలనీవాసులు అందరూ నైవేద్యాలు ఏర్పాటు చేసుకొని అమ్మవార్లకు సమర్పిస్తారు ఆ తరువాత అమ్మవార్లకు పూజలు నిర్వహించి మేకలను కోళ్లను బలియడం సంప్రదాయంగా భావిస్తారు ఈ బలిచిన మేకల నుండి తీసినటువంటి పేగులను అమ్మవారికి ఎదురుగా లుంకడియా విగ్రహానికి దానికి పేర్చి వాటి పైనుండి పశువులను గొర్రెలను మేకలను జంతువులను దాటించడం జరుగుతుంది. ఇలా దాటే దానినే దాటుడు పండగగా జరుపుకుంటారు కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా, ముఖ్యంగా పశువులకు ఎటువంటి అంటువ్యాధులు రాకుండా సీత్లా దేవి కాపాడుతుందని గిరిజనుల నమ్మకం.పశు సంపద వృద్ధి చెందాలని, పాడి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఈ పండుగను జరుపుకుంటారు. మానవులకు, ప్రకృతికి మధ్య ఉన్న బంధాన్ని సూచిస్తుంది, ప్రకృతి కరుణించాలని వేడుకుంటారు.సామూహికంగా ఈ పండుగను జరుపుకుంటారు, ఐక్యతను పెంపొందిస్తుంది. ప్రతి సంవత్సరం శీతల భవాని పండుగ ను జరుపుకోవడం ఆనవాయితీ. ఈకార్యక్రమం లో గూగులోతు వాల్య నాయక్ ,హంలోతు బాలా నాయక్ గూగులోతు నామానాయక్ , శోభారాణి గూగులోతు భీమ నాయక్ , మూడ్ కిషన్ నాయక్ , మూడ్ విజయ్ కుమార్ నాయక్ ,బాణోతు సేతురాం నాయక్ , భూక్యా భీమా నాయక్ ,ఇస్లావత్ దశరథ్ నాయక్ , ఇస్లావత్ సుధాకర్ నాయక్ ,గూగులోతు వెంకన్న నాయక్ ,గూగులోతు రాజేశ్వరి,ఇస్లావత్ సునీత,గూగులోతు మలి,గూగులోతు అమ్మి గూగులోతు శ్రీకాంత్ నాయక్ , పాల్గొన్నారు

## ..బాపట్ల పట్టణ పారిశుద్ధ్య సమీక్ష సమావేశంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్



బాపట్ల (నిజం చెపుతాం) పురపాలక సంఘ కార్యాలయ కమీషనర్ వారి ఛాంబర్ నందు వార్డు పారిశుధ్యం మరియు పర్యావరణ కార్యదర్శులతో మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి పట్టణ పారిశుద్ధ్యం విషయమై సమీక్ష సమావేశం నిర్వహించారు.శ్రీయుత కమిషనర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆంధ్రప్రదేశ్ వారు మరియు కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ బాపట్ల వారి ఆదేశాల ప్రకారం పట్టణం లో గృహాల నుండి ప్రతిరోజు సేకరించే చెత్తను తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తరువాత మాత్రమే వారి నుండి తీసుకోవాలని ఆ విధంగా పారిశుద్ధ్య కార్మికులకు సూచనలను ఇవ్వాలని వారికి తెలియజేశారు. వేరు చేయకుండా గృహ యజమానుల వద్ద నుండి సేకరించవద్దని అన్నారు. ఇందు విషయమై నిరంతర పర్యవేక్షణ నిమిత్తమై పురపాలక సంఘ విభాగ అధిపతులను కూడా నోడల్ అధికారులుగా నియమిస్తున్నామని, వారు నిరంతరం వార్డుల నందు పారిశుద్ధ్య మరియు పర్యావరణ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని పై తెలిపిన విధంగా మూడు దశలలో చెత్తను వేరు చేసే విషయమై ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛ భాపట్లగా తీర్చిదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశము నందు మునిసిపల్ ఇంజనీర్ ఎస్. ఎస్. ఆర్.కృష్ణారెడ్డి, రెవిన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్ గారు,శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్ , శ సి.హెచ్. కరుణా ,సచివాలయ సిబ్బంది మరియు శానిటరీ మేస్త్రీలు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి రాకుండా.. కేసీఆర్‌ను అడ్డుకుంటున్నారు




మహబూబాబాద్, జులై,8,(నిజం న్యూస్ ) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలకు, పదేళ్ల అధికారంలో ఉన్న గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం, అప్పులపై లెక్కలతో సహా అసెంబ్లీలో చర్చిద్దామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి( సవాల్ విసిరితే, ఆ సవాల్ కు సమాధానం ఇవ్వకుండా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను అసెంబ్లీకి రాకుండా అడ్డుపడుతూ, ఎవరు పడితే వారే బహిరంగ చర్చ పేరుతో పిలిస్తే ఎలా వెళతామని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం ప్రెస్ క్లబ్ వద్ద చర్చ అంశంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా సోమ్లా తండాలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి బట్టి ప్రసంగించారు.రైతాంగానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని గొంతు చించుకొని అరుస్తున్న బీఆర్ఎస్ నేతలు ఎక్కడ అన్యాయం జరిగిందో అసెంబ్లీకి వచ్చి చూపాలని సవాల్ విసిరారు. లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేయకుండా 25 వేల చొప్పున నాలుగు సార్లు వేసి వడ్డీకే సరిపోయిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేయడం అన్యాయమా అంటూ ప్రశ్నించారు. అలాగే రైతులకు భీమా సౌకర్యం, సన్నధాన్యానికి బోనస్ 500 చొప్పున చెల్లించడం, గతంతో పోలిస్తే విద్యుత్తు డిమాండ్ పెరిగినప్పటికీ ఎక్కడ కూడా కోతలు లేకుండా ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం, అలాగే పేదల ఇండ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం అన్యాయమా అంటూ ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయమా అంటూ ప్రశ్నించారు. 18 నెలల కాలంలో వ్యవసాయ రంగానికి 70 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం అన్యాయమా అంటూ ప్రశ్నించారు. లక్షన్నర కోట్ల రూపాయలతో చేపట్టిన ప్రాజెక్టులో వల్ల పట్టుమని పది ఎకరాలకు నీళ్లు ఇవ్వలేని మీరు రైతాంగం, పేదల గురించి మాట్లాడడం చూస్తే నవ్వొస్తుందన్నారు. నీళ్ల కేటాయింపులో జరుగుతున్న అన్యాయం పైనే ప్రజల ఆకాంక్షలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఆంధ్ర కు వెళ్లి ఇష్టం వచ్చినట్లు హామీ ఇచ్చి తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం కృష్ణ, గోదావరి బేసిన్ లలో తెలంగాణకు రావలసిన నీళ్ల వాటా కోసం నిక్కచ్చిగా పోరాడుతుందని, ఈ విషయంపై కూడా అసెంబ్లీలో చర్చిద్దామని రమ్మంటే, అసలు నిజాలు బయటికి వస్తాయని, అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేస్తూ, బహిరంగ చర్చ అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయదలుచుకుంటే అసెంబ్లీకి రండి, 10 సంవత్సరాలు పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను అసెంబ్లీకి రమ్మనండి, సంక్షేమ, అభివృద్ధి, నీళ్లు, నిధులు, ఉద్యోగాల అంశాలను చర్చిద్దామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేటీఆర్ కు సవాల్ విసిరారు. మీరు చేసిన పాలన నచ్చక, ప్రజలు మాకు అధికారం ఇచ్చారని, ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చినా ఇంకా మీ తీరు మారలేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ కు డిపాజిట్లు కూడా దక్కవని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు.

# ఖనిలో..ఘనంగా వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు

రామగుండం జూలై 8, (నిజం న్యూస్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా, గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో వై యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు నాజీముద్దీన్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో..వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలనలో చేసిన వైఎస్ రాజశేఖర రెడ్డి అగ్రగామి సేవలను స్మరించుకొని,ఆయన జీవన భాగస్వామ్యాన్ని చర్చించడం జరిగింది.ఆయన అద్భుత సేవలు:డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి,రాష్ట్ర పాలనలో ప్రవేశపెట్టిన నిధుల కేటాయింపు,విద్య, ఆరోగ్య,శోషణ,రైతుల సంక్షేమం వంటి అంశాలలో చేసిన విశేష సేవలకు చిరపరిచితులు. ఆయన కేవలం రాజకీయ నాయకుడే కాకుండా..ప్రజల కోసం మంచి చేయడంలో తన ప్రత్యేకతను చూపిన మహనీయుడు. పేదలు,రైతులు, యువత,మహిళల కోసం చేసిన విధానాలు,ప్రాజెక్టులు ఆయనను మరింత ప్రజాదరణ పొందిన నాయకుడిగా నిలబెట్టాయి.జయంతి వేడుకలు: ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, గోదావరిఖని మెయిన్ చౌరస్తా లో ఏర్పాటైన ఈ వేడుకలో వై యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు నాజీముద్దీన్ మాట్లాడుతూ,"వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజా పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి,అవి ప్రజల జీవితాలను మార్చేశాయి.ఆయన ప్రతిభ,దేశభక్తి,ప్రజల పట్ల ప్రేమ ప్రజా నాయకత్వానికి ఆదర్శంగా నిలిచాయి." అని పేర్కొన్నారు.ప్రత్యేక గుర్తింపు:ఈ కార్యక్రమంలో... వైఎస్ రాజశేఖర రెడ్డి సేవలను స్మరించేందుకు జిల్లా నాయకులు,పార్టీ కార్యకర్తలు,యువత, నాయకులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. అలాగే,యువతను ప్రేరేపించే అంశాలపై స్నేహపూర్వక చర్చలు కూడా నిర్వహించారు యువతకు పిలుపునాజీముద్దీన్ ఈ సందర్భంలో యువతకు పిలుపునిస్తూ,"వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రేరణతో,మనం యువతలో కొత్త మార్పులు తీసుకురావాలి.ప్రజల అభ్యున్నతికి శ్రమించాలి.మనం వారు చూపించిన మార్గంలో ప్రయాణించాలి."అని అన్నారు.సామాజిక సేవలు మరియు ప్రాముఖ్యత:ఈ కార్యక్రమం వైఎస్ రాజశేఖర రెడ్డి సామాజిక సేవలు, ప్రాముఖ్యతను కొత్త తరానికి పరిచయం చేసే ఉద్దేశ్యంతో.. జరిగింది. వై ఎస్ జయంతి సందర్భంగా తీసుకున్న తీర్మానాలు ప్రజల సమగ్రాభివృద్ధికి మరింత దారితీస్తాయని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.ప్రజా కృషి:ఈ వేడుకలో అన్ని వర్గాల ప్రజలు, యువత,మహిళలు మరియు రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు."రాజశేఖర రెడ్డి పాలన ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచాయి." అని వారి సేవలను స్మరించుకుని, యువతకి ప్రేరణ ఇచ్చే కార్యక్రమాలు ఏర్పాటు




చేయాలని కూటమి నిర్ణయించింది.భవిష్యత్తు దృష్టి:వచ్చే రోజుల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి "ప్రజా న్యాయం"ను కొనసాగిస్తూ,ఏప్రిల్ నెలలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని, యువతను ఆకట్టుకోవడానికి యువకులపై దృష్టి పెట్టాలని నాజీముద్దీన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల్లో అడ్డగోలుగా దోపిడీ....

- నిద్రావస్థలో జిల్లా విద్యాశాఖ
- నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు
- విద్యాశాఖ తీరుపై ప్రజల ఆగ్రహం

మచిలీపట్నం, జూలై 8,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.నిద్రపోతున్న వారిని లేపవచ్చు,కాస్త కునుకు తీస్తున్న వారిని సైతం లెపవచ్చు,కానీ నిద్రపోకుండా నిద్రపోతున్నట్లు నటించేవారిని ఎవరైనా లేపగలమా.అటువంటి పరిస్థితిలో కృష్ణా జిల్లా విద్యాశాఖ వుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.విద్యాశాఖ పనితీరు పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.ఇందులో వాస్తవం లేకపోలేదు.ఎందుకంటే దశాబ్దాలుగా చూస్తే విద్యాశాఖ ఎప్పుడూ ప్రైవేటు విద్యాసంస్థలకు అనుకూలంగా వుంటుందన్న అపవాదు వున్నదే.ఎందుకంటే జిల్లాలో వున్న ప్రైవేటు,కార్పొరేటు విద్యాసంసంస్థల్లో జరుగుతున్న నిలువుదోపిడీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.జగమెరిగిన బ్రాహ్మణునికి జంధ్యమేల అన్న చందాన ,ప్రైవేటు విద్యాసంస్థల్లో జరిగే అడ్డగోలు దోపిడీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.అలాగే జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉంటుందో అంతకంటే ఎక్కువగా చెప్పాల్సిన అవసరం లేదు.ఈ విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభ మయ్యింది.ఫీజులు విషయం షరా మామూలే.అవకాశమున్నంత వరకు తల్లితండ్రుల నుండి లాగటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.అయితే ఈ విషయంలో కేవలం ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థలను మాత్రమే తప్పుపట్టలేము.ఎందుకంటే అన్ని తెలిసే తల్లితండ్రులు తమ పిల్లల్ని ఆయా పాఠశాలల్లో జేరి పిస్తున్నారు.కానీ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లోనే పుస్తకాలు,స్కూల్ యూనిఫాం అమ్ముతున్నారు.ఈ విషయంలో కొన్ని పాఠశాలల యాజమాన్యాలు దొంగల దోపిడీ చేస్తున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వేల రుపాయల్లో వసూలు చేస్తున్నారని తల్లి తండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 7వ తరగతినుండి పదవ తరగతి వరకు పుస్తకాలు దాదాపు పదివేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు.అయితే ఇందులోకూడా ఆయా పాఠశాలల స్థాయి బట్టి పుస్తకాల రేటు వుంటుంది.కార్పొరేటు విద్యాసంస్థల్లో అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు.ఇకపోతే కాస్త పేరున్న ప్రైవేటు పాఠశాలలు సైతం తక్కువతినలేదు.కార్పొరేటు విద్యా సంస్థలకు ధీటుగా పుస్తకాల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారు.దీనికి తోడు కొన్ని పాఠశాలల్లో స్కూల్ యూనిఫాం సైతం అమ్మకాలు సాగిస్తున్నారు.విద్యార్థులు తప్పని సరిగా అక్కడే యూనిఫాం తీసుకోవాలి లేకపోతే ఆయా యాజమాన్యాలు అంగీకరించవు.పోనీ బయట కొందామన్నా కూడా ఇక్కడే ఒక మతలబు ఎదురవుతోంది.ఎందుకంటే ఆ యూనిఫాం కేవలం ఆ పాఠశాలల్లో మాత్రమే దొరుకు తాయి.బైట మార్కెట్లో దొరకవు కాబట్టి,గత్యంతరం లేక తప్పని పరిస్థితుల్లో,అధికరేటు పెట్టీ బట్టలు కొనాల్సి వస్తోందని తల్లితండ్రులు వాబోతున్నారు.పోనీ ఇవ్వేమైన నాణ్యతగా వుంటాయా అంటే సమాధానం దొరకదు.కిమ్మనకుండా, నోరుమూసుకుని ,తలవంచుకొని కొనుక్కోవాల్సిందే.నిబంధనలకు విరుద్ధంగా కొన్ని పాఠశాలల్లో పుస్తకాలు,యూనిఫాం అమ్ముతుంటే జిల్లా విద్యాశాఖ ఏమాత్రం పట్టించుకోవటం లేదనీ ప్రజలు మండిపడుతున్నారు.పర్యవేక్షణ,తనిఖీలు చేయాల్సిన విద్యాశాఖ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రజలు నిలదీస్తున్నారు.సాక్షాత్తు విద్యాశాఖ అధికారి కొలువై ఉన్న జిల్లా కేంద్రం మచిలీపట్నంలో లోనే ఇలా నిలువుదోపిడీ జరుగుతుంటే ఇంకా గ్రామీణ ప్రాంతాలలో ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.బహిరంగంగానే పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు అమ్మకాలు పాఠశాలల్లోనే జరుగుతున్నా కూడా అధికారులకు కనపడటం లేదా అని ప్రశ్నిస్తున్నారు.కనపడక పోవటం అంటూ ఏమీ లేదు ,అమ్మకాలకు విద్యాశాఖ అధికారులు సహకారం ఉంది కనుకనే ప్రైవేటు,కార్పొరేటు విద్యాసంస్థల్లో అడ్డగోలుగా దోపిడీలు జరుగుతున్నాయని ప్రజలు ద్వజమెత్తారు తున్నారు.నిజమే ప్రజల ఆగ్రహంలో, ఆరోపణల్లో ఎటువంటి తప్పు కనిపించటం లేదు.ఎందుకంటే ఇది ఇప్పుడు ప్రారంభమైనది కాదు.దశాబ్దాల క్రితమే ఈ విష బీజం నాటుకోంది .అది కాస్త కాలక్రమేణా మర్రి చెట్టులా విస్తరించి పోయింది.ప్రారంభం లోనే దీనిని అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లు వదిలేయటం విద్యా వ్యవస్థకు శాపంగా మారింది.గతంలో కొందరు విద్యా శాఖ అధికారులు కొన్ని చర్యలు చేపట్టారు.దానికారణంగా కొంత నియంత్రణ జరిగింది.కానీ జిల్లా విద్యా శాఖ అధికారులు అందరూ ఒకేవిధంగా వుండరు కదా.దానికారణంగానే కొన్ని ప్రైవేటు,కార్పొరేటు విద్యాసంస్థల్లో నిలువు దోపిడీ జరుగుతున్నా స్పందన కరువై పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.దీనిపై అధికారులు దృష్టి పెట్టీ నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు సాగిస్తున్న విద్యా సమస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే జిల్లా విద్యాశాఖ అధికారులు అంత సాహసం చేయగలరా అంటే అనుమానమే.

# గతంలో ప్రసన్నకుమార్ రెడ్డి నాపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు: అనిత

టీడీపీ మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ప్రసన్న కుమార్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వైసీపీ అధినేత జగన్‌కు ఆమె సూచించారు. మహిళలను అగౌరవపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని, దీనిపై జగన్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లా బొబ్బిలి పర్యటనలో భాగంగా ఆమె 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "మహిళా ఎమ్మెల్యేలను మరింత గౌరవించాల్సింది పోయి, ఇలా అనుచితంగా మాట్లాడటం దుర్మార్గం. దమ్ముంటే ఆ వ్యాఖ్యల వీడియోను తన తల్లికి, భార్యకు, బిడ్డకు చూపించాలి" అని ప్రసన్న కుమార్‌కు అనిత సవాల్ విసిరారు. గతంలో తనపై కూడా ప్రసన్న కుమార్ ఇలాగే ఇష్టానుసారంగా మాట్లాడారని ఆమె గుర్తుచేశారు.

# విద్యాసంస్థల సమీపంలో సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే ఉ పేక్షించం: జిల్లా ఎస్పీ



బాపట్ల( నిజం చెపుతాం )బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పోలీస్ అధికారులు తమ పరిధిలో ఉన్న విద్యాసంస్థల సమీపంలోని దుకాణాలు, బడ్డీ కొట్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఈగల్ చీఫ్ శ్రీ ఆకే రవికృష్ణ ఐపీఎస్ సూచనల మేరకు బాపట్ల జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది కూడా ఈ తనిఖీలలో పాల్గొన్నారు. తనిఖీల అనంతరం పోలీస్ అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాల గురించి వివరించారు.ఈ తనిఖీలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలలో సిగరెట్లు, పాన్, గుట్కా, గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే నిబంధన ఉందన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలను సంబంధిత పోలీస్ అధికారులు ముమ్మరంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. నిబంధనలను ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు, పాన్, గుట్కా వంటి వాటిని విక్రయిస్తున్న వారి పై %జుూాూ% చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉ న్నతమైన భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేసే సమయంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే మత్తుపదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్నవారు (లేదా) అక్రమంగా వాటిని విక్రయిస్తున్నవారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా చేస్తే వారిపై %చీణూా% చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాలు లేని ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు లేదా టోల్ ఫ్రీ నంబర్ 1972 కు కాల్ చేయాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.

# ఆరోగ్య ప్రదాత రైతు బాంధవుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

## - బలభద్రపురలలో వైయస్సార్ విగ్రహానికి పుష్పాంజలి అర్పించి,పాలాభిషేకం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జులై 08తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో మాజీ సీఎం స్వర్గీయవైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు.ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి,పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడంలో అపూర్వమైన సేవలందించిన మహానేత, రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యశ్రీ రూపంలో ఆరోగ్య హక్కును అందించిన నాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డినీ మాజీ శాసనసభ్యులు ఘనంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని వైయస్ఆర్ సేవలను గౌరవపూర్వకంగా స్మరించుకున్నారు. ఆయన పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అందించి, వైద్య ఖర్చుల భారం నుండి విముక్తి కల్పించిన దయామయుడు. ప్రజా ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104 వంటి సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు .నాయకులు మాట్లాడుతూ %-% ఆరోగ్యమే మహాభాగ్యం అన్న చాటువును ఆచరణలో చూపించిన మహానేత వైయస్ఆర్ అని. ఆయన చూపించిన ప్రజా సంక్షేమ మార్గమే నేడు దేశమంతా ఆరోగ్య విప్లవానికి నాంది పలికింది. ఆయన సేవలు మనందరికీ శాశ్వత స్ఫూర్తి అని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం12 గంటలకు గ్రామ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి(కోటరాము)నివాసం వద్ద వైస్సార్ వీరాభిమాని అయిన పేరూరి మణికంఠ అద్వర్యం లో భోజనాలు ఏర్పాటు చేశారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పేరూరి మణికంఠ ను పూలమాల మరియు శాలువాతో సత్కరించారు.తరవాత డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతులు మీదగా భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో కొవ్వూరి వెంకటరామారెడ్డి (గ్రామ శాఖ అధ్యక్షులు), నల్లమిల్లి వెంకట్ రెడ్డి (ఉప సర్పంచ్), సబ్బెళ్ళ సుజాత వీర్రాఘవరెడ్డి (ఎంపీటీసీ), గుబ్బల అలేఖ్య లాజర్ బాబు (శాప్ మాజీ డైరెక్టర్), ఎస్.వి.వి సత్యనారాయణ రెడ్డి (మాజీ సొసైటీ అధ్యక్షులు), మామిడాడ వీరబాబు (స్కూల్ మాజీ చైర్మన్), గొర్రిపూడి శ్రీనివాస్ (దేవస్థానం మాజీ అధ్యక్షుడు), కోనాల రామకృష్ణారెడ్డి (వార్డు సభ్యులు), బొడ్డు శ్రీనివాసు (వార్డు సభ్యులు), కర్రి అచ్చిరెడ్డి (వార్డు సభ్యులు), మత్తుకూరి దొర (వార్డు సభ్యులు), కొట్టాని రాంబాబు, వైభావుల వెంకట రమణ, సత్తి శ్రీనివాస రెడ్డి (ఎల్ఐసి), ఫైనాన్స్ సత్తిబాబు, మండ వీర్రాఘవరెడ్డి, జి. విశ్వనాథరెడ్డి, కర్రి దుర్గా రెడ్డి, డోకుబుర్ర సత్యానందం, ఆకాశపు రాజు, నక్క సత్తిబాబు



తదితరులు పార్టీ నాయకులు, మండల నేతలు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైయస్ఆర్ గారి పట్ల తమ అపారమైన ప్రేమను చాటుకున్నారు.

# జిల్లాలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి..బంగారు కుటుంబాలను దత్తత స్వీకరించి ఆదర్శంగా నిలవాలి

## -జిల్లా వ్యాప్తంగా లక్షా 2వేల బంగారు కుటుంబాల గుర్తింపు..

కాకినాడ, జూలై 8 (నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లాలో పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో ముచ్చటించి వారి అవసరాలను స్వయంగా నోట్ చేసుకున్న జిల్లా కలెక్టర్పేదరిక నిర్మూలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో 1.02 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మార్గదర్శిగా తాను స్వీకరించిన బంగారు కుటుంబాలలో మూడు కుటుంబాలను మంగళవారం ఆయన సందర్శించారు. తొలుత పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామం సుబ్బారాయుడుపేటలోని దొండపాటి చార్లెస్ కుటుంబాన్ని, జగ్గంపేట మండలం కాట్రావుపల్లి గ్రామం ఏనుగులమ్మ తల్లి గుడి దగ్గర ఉన్న శాంతా నాగదుర్గ, ప్రత్తిపాడు మండలం ప్రతిపాడు గ్రామంలోని మాదే రమణ కుటుంబాలను జిల్లా కలెక్టర్..అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ కుటుంబ సభ్యులతో ఏకాంతంగా సమావేశమై వారి అవసరాలు, ప్రస్తుత కుటుంబ ఆర్థిక పరిస్థితిని, ప్రభుత్వం నుంచి అందుతున్న ఇంటింటికీ కుళాయి, విద్యుత్తు కనెక్షన్లు, దీపం-2, రేషన్ సరుకులు, ఇతర సదుపాయాలు, సామాజిక ఫించను సక్రమంగా అనుకుందా.. తల్లికి వందనం, విద్యార్థి మిత్ర కిట్లు ఇతర సంక్షేమ పథకాల వివరాలను ఆరా తీశారు. గృహం, కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్యం పరిస్థితి, పిల్లల చదువులు, ఉపాధి అవకాశాలు వంటి విషయాలను జిల్లా కలెక్టర్ నేరుగా కుటుంబ సభ్యులతో ముచ్చటించి అడిగి





తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వడ్లమూరు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పేదరికం లేని సమాజ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అట్టడుగున ఉన్న కుటుంబాలకు సంపన్న కుటుంబాలు సాయం అందించడమే పీ4 లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు మార్గదర్శకులుగా.. బంగారు కుటుంబాలను దత్తత స్వీకరించే కార్యక్రమాన్ని చేపట్టడ జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ గా తాను ఐదు బంగారు కుటుంబాలను స్వీకరించడం జరిగిందన్నారు. సాయం చేసే వారిని మార్గదర్శిగా, సాయం పొందే వారిని బంగారు కుటుంబంగా పిలవడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పీ4 కార్యక్రమం కింద కాకినాడ జిల్లాలో 1.2 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రానున్న వారం రోజుల్లో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బంగారు కుటుంబాలను స్వీకరించడం జరుగుతుందని జిల్లాలో ఇప్పటివరకు 1,710 బంగారు కుటుంబాలను మార్గదర్శకులు స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ బంగారు కుటుంబాలను సందర్శించి రెండు మూడు నెలల్లో వారి అవసరాలు, సమస్యలను ఎలా అధిగమించాలో అందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. సహాయం చేయగలిగే స్థితిలో ఉన్న వ్యక్తులు మార్గదర్శకులుగా పేదరికంలో ఉన్న బంగారం కుటుంబాలకు చేదోడుగా నిలిచే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఆగస్టు 15 నాటికి ప్రతి ఒక్క మార్గదర్శికి ఒక బంగారు కుటుంబం అనుసంధానం చేయాలనే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణి, జిల్లా ప్రణాళిక అధికారి పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసు, పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు

## - మండలంలో పలు గ్రామాల్లో వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు



పిఠాపురం కాంసెన్సీ యూ కొత్తపల్లి మండలం (నిజాం రిపోర్టర్) జూలై 8ఈరోజు మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డా. శ్రీ వైస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలో కాకినాడ మాజీ పార్లమెంట్ సభ్యురాలు పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ వంగా గీత ఉప్పాడ సెంటర్లో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం భారీ కేకు కార్యకర్తలు నడుమ కట్ చేశారు ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడు భారతదేశం లో గొప్ప నాయకుల్లో రాజశేఖర్ రెడ్డి ఒక్కరు అని ఆరోగ్య,108,ఫీజు రియంబర్స్మెంట్, పథకాలు ప్రవేశపెట్టి చరితార్థుడు అయ్యారు అని రాజశేఖర్ రెడ్డి గారిని కొనియాడారు అనంతరం ఉప్పాడ కు చెందిన మెరుగు శ్యామ్ కొన్ని రోజుల కిందట సముద్రంలో చేపల వేటకి వెళ్లి మరణించాడు ఆయన కుటుంబ సభ్యులు శ్యామ్ కష్టార్జితంపై ఆధారపడి ఉన్నారని తెలుసుకొని వారి కుటుంబానికి కుట్టు మిషన్ ఇవ్వడం జరిగింది తర్వాత మండలంలోని కొన్ని గ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి మండల మరియు జిల్లా రాష్ట్ర నాయకులు పలువురు కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రాష్ట్ర దివ్యాంగుల చైర్మన్ పదవిఇవ్వాలని

## - త్రిశూల్ దివ్యాంగుల రక్షక్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు: కరువ ఈరన్నలి



ఆదోని జూలై 08 (నిజం న్యూస్ ) రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేయడానికి రాష్ట్ర దివ్యాంగుల చైర్మన్ పదవిఇవ్వాలని :త్రిశూల్ దివ్యాంగుల రక్షక్ ఫౌండేషన్ అంతర్జాతీయ.అధ్యక్షులు కురువ ఈరన్న. మంత్రి నారా లోకేష్ ను కలిసి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు గత టిడిపి పాలనలో మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు దివ్యాంగుల మీద చూపించిన ప్రేమ నేటికి మరువలేనిది మొట్టమొదటిగా ఆంధ్ర రాష్ట్రానికి పెన్షన్ తెప్పించి దివ్యాంగులకు పెన్షన్ ఇవ్వడం చరిత్రని అలాగే దివ్యాంగులకు అన్ని పథకాలు వర్తించే విధంగా జీవోలు విడుదల చేయడంతో పాటు దివ్యాంగులకు.కార్పొరేషన్ఏర్పాటు చేయడంతో పాటు. ఉద్యోగుల రిజర్వేషన్లు బస్సు, రైల్వే,రిజర్వేషన్లు అమలు చేయడం జరిగింది

# మహిళ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలి

**- పల్లం సరోజినీ జీవన్**

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై అనుచితమైన వ్యాఖ్యలు చేసిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ నీది నోరా....మురుగు కాలవ**

**- రాజకీయంగా విమర్శలు చేసుకోవాలే కానీ వ్యక్తిగత విమర్శలు ఏమిటి**

**- రాక్షసుల నోటి నుండి వేదాలు వస్తాయని అనుకోవటం పొరపాటే, సొంత చెల్లి తల్లిని చూడని అధినాయకుడు దగ్గర ఉన్న వ్యక్తులకు మంచి మాటలు వస్తాయని ఎలా నమ్మగలుగుతాములే**

**- అధికారంలోకి వస్తే ఏదో చేస్తాం అని సినిమా డైలాగులు అంటున్నారు ఇప్పుడు అధికారంలో ఉన్న మేము ఏమి చేయలేమా, కక్ష సాధింపులు కూటమి ప్రభుత్వం నైజం కాదు**

**- ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాటం చేయలేని పిరికిపందలు ఎవరో ప్రజలు గ్రహించారు**

**- విగ్రహ రాజకీయాలు చేస్తున్న బాపట్ల వైసీపీ నాయకులారా నోరు జాగ్రత్త, మా నాయకుల విగ్రహం, స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలు కూడా ఉన్నాయి**

**- ఒక పద్ధతి ప్రకారం అధికారులతో చర్చించి అందరి విగ్రహాలు ఎక్కడ ఉంచాలో అధికారుల నిర్ణయిస్తారు**

బాపట్ల ( నిజం చెపుతాం ).....మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మీకు సరైన పద్ధతేనా ప్రసన్ కుమార్ రెడ్డి , మనం ఒక తల్లి గర్భం నుంచి జన్మించాం,ఆడవారిని గౌరవించుకునే సభ్య సమాజంలో మహిళలను అవమానించడం ఎంతవరకు కరెక్టు, రాజకీయంగా విమర్శలు చేసుకోవచ్చు కానీ వ్యక్తిగత విమర్శలు సరైన పద్ధతేనా ప్రసన్నకుమార్ అని, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలే కానీ వ్యక్తిగత విమర్శలు చేస్తూ, ఆ మాటలకు చప్పట్లు కొడుతూ వెకిలి ఆనందం పొందిన ప్రతి ఒక్కరూ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు, గతంలో మీ వైసీపీ పార్టీ పాలన సరిగ్గా లేదు అని, అభివృద్ధి గాలికి వదిలేసారని,మోసంతో పార్టీని అధికారంలో తెచ్చుకున్నారని ప్రజలు గ్రహించి మీకు బుద్ధి చెప్పిన ఇంకా మారటం లేదు.. రేపు ఏదో అధికారంలోకి వస్తే మేం ఏదో చేస్తామని మాట్లాడుతున్నారు, పార్టీ అధికారంలోకి వస్తే తర్వాత చేయబోయే అభివృద్ధి గురించి మాట్లాడే కానీ చంపుతాము నరుకుతాము, రఫా రఫ్ఫా అంటే ఓట్లు రావు గుర్తు పెట్టుకో జగన్మోహన్ రెడ్డి, ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తిగా ప్రజా సమస్యలపై పోరాటం చేయడం చేతకాని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఒక క్రమశిక్షణ కలిగిన



పార్టీలో ఉన్నాము కాబట్టే మీరు ఇప్పటికీ ఇలా మాట్లాడుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు గారి మీద, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన మీరు మాట్లాడుతున్న అధికారంలో ఉన్నాము కాబట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచిస్తున్నామే తప్పితే మీలాంటి సంస్కారహీనులలను తో వాదనపడి రాష్ట్ర అభివృద్ధికి వెనకడుగు వేయడం ఇష్టం లేదు కాబట్టే, మౌనంగా ఉ ంటున్నాము, ". బాపట్ల ఎంపీ మరియు బాపట్ల ఎమ్మెల్యే ఇరువురు కలిసి బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి కొరకు అనునిత్యం అధికారులతో కలిసి తగిన ప్రణాళికలు రచించుకుంటూ ముందుకు వెళ్తున్నారని,మంచి చేసే వ్యక్తులకు సహకారంగా ఉండాలని, కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ప్రజలు గ్రహించారని, మీ వైసీపీ పార్టీ అధికారంలోకి రావడం అసాధ్యం అని గుర్తు పెట్టుకోవాలని పల్లం సరోజినీ జీవన్ తెలిపారు